జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 24, ఆగస్టు 2023 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## అమిత్ షాకు చంద్రబాబు శుభాకాంక్షలు

విజయవాడ, మహానాడు: మహారాష్ట్రలో ఎన్డీయే కూటమి సంచలన విజయం వైపు దూసుకెళు తుండడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో మళ్లీ మహాయుతి ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని అన్నారు. కేంద్ర హోంమంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షాకు చంద్రబాబు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్ర ప్రజలు అపూర్వ విజయం కట్టబెడు తున్నారని వ్యాఖ్యానించారు.

## అనంతపురం జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన



అమరావతి, మహానాడు: అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం, కలగాసుపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృత్యువాత పడటంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చిన సీఎం... ఒక్కో మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

పవర్ పాలిటిక్స్

# అదానీ..షిర్డిసాయిపై వేటే..రైటు

- తెలుగురాష్ట్రాల్లో 'అదానీ' మంటలు
- చంద్రబాబు-రేవంత్‌కు అదొక్కటే పరిష్కారం
- కళంకితుడి నుంచి వందకోట్ల విరాళం ఎందుకు?
- ఆ వందకోట్లు అదానీకి వాపసు చేయాలంటున్న తెలంగాణ విపక్షం
- యాదాద్రిలో అదానీ సిమెంట్ కంపెనీ ఒప్పందం రద్దు చేయాల్సిందే
- తెలంగాణలో 12,400 కోట్ల ఒప్పందాల రద్దుపై రగడ
- ఏపీలో దమ్ముంటే ఒప్పందాలు రద్దు చేయాలని వైసీపీ సవాల్
- ఏమాత్రం వెరవకుండా వైసీపీ ఎదురుదాడిలో ధీమా ఏమిటి?
- వైసీపీ సవాల్ చేసినా కొరడా ఝుళిపించకపోతే మౌనంగా ఉంటే అప్రతిష్ట
- పైగా ప్రజల దృష్టిలో అనేక అనవసర అనుమానాలు
- అదానీతో ఒప్పందం వల్ల భారమని గతంలోనే టీడీపీ ఆరోపణ
- జగన్-అదానీ ఒప్పందంపై విరుచుకుపడిన నాటి పీఏసీ చైర్మన్ పయ్యావులకేశవ్
- ఇప్పుడు కేశవ్ మౌనానికి కారణమేమిటి?
- కూటమి వాటిని రద్దు చేయకపోతే మోదీ ఒత్తిళ్లతో చేయడం లేదన్న అపవాదు
- షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ లీజు భూములు రద్దు చేయరేం?
- ట్రాన్స్‌ఫార్మర్ల కొను 'గోల్‌మాల్'పై విజిలెన్స్ ఏదీ?
- చర్య తీసుకోకపోతే విశ్వసనీయ కోల్పోయే ప్రమాదం
- విద్యుత్ శాఖ మంత్రి చర్యల కొరడా ఝుళిపించరేం?
- షిర్డిసాయి అక్రమాలపై సమీక్షించని విద్యుత్‌శాఖ మంత్రి
- అసలు షిర్డిసాయి కంపెనీకి నోటీసులిచ్చారా?
- ఇప్పుడు కొత్తగా మంత్రికి అదానీ తలనొప్పి
- కూటమి సర్కారుకు అప్రతిష్ట తెస్తున్న ఓ ఐఏఎస్

మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

కూటమి సర్కారు తనకు సంబంధం లేని అంశాలతో తలనొప్పి ఎదుర్కొంటోంది. జగన్ జమానాలో జరిగిన ఒప్పందాలను 'కక్షసాధింపులు ఉండ వు. పారిశ్రామి వాతావరణం చెడగొట్టకూడదన్న' కారణంతో







రద్దు చేయని ఫలితంగా.. ఇప్పుడు సమస్యలను 'కొని' తెచ్చుకుంటున్న వైచిత్రి.

సూపర్‌సిక్స్ హామీల అమలు, పనిచేసిన వారికి పదవులతో పట్టం కట్టడంపై దృష్టి సారించాల్సి.. కార్యకర్తలను మెప్పించాల్సిన ఈ సమయంలో..జగన్ జమానాలో జరిగిన విద్యుత్ ఒప్పందాలు, భూముల కేటాయింపులు రద్దు చేయకుండా, మీనమేషాలు లెక్కించడం వైసీపీకి అలుసయిపోవడం విశేషం. అంటే కూటమి సర్కారు జగన్ జమానాలో కుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయలేదన్న భరోసాకు వచ్చేశారన్నమాట.

అందుకే అడ్డగోలు ఒప్పందాలు చేసుకున్న వైసీపీ సర్కారు.. ఇప్పుడు భయపడటం బదులు, ఎదురుదాడి చేయడం కూటమి వర్గాలను నిశ్చేష్టులను చేస్తోంది. 'దమ్ముంటే అదానీతో చేసుకున్న ఆ ఒప్పందాలు రద్దు చేయమ'ని సవాల్ చేసే స్థాయికి వెళ్లిందంటే.. తప్పు ఎవరిది? లోపం ఎక్కడ? ప్రభుత్వానిదా? అధికారులదా?.. ఇదీ ఇప్పుడు ఏపీలో హాట్‌టాపిక్.

అదానీ ప్రకంపనలు ఏపీతోపాటు తెలంగాణనూ బలంగానే తాకుతున్నాయి. స్కిల్ యూనివర్శిటీకి అదానీ వందకోట్ల విరాళం ఇప్పుడు వివాదంగా మారుతోంది. అదానీపై అమెరికాలో కేసు నమోదైన నేపథ్యంలో, ఆ విరాళాన్ని కళంకితుడైన అదానీకి వాపసు చేయాలని విపక్షం గట్టిగా డిమాండ్ చేస్తోంది. మూసీ ప్రాజెక్టు అదానీకే

SSE SHIRDI SAI ELECTRICALS LTD

కట్టబెడుతున్నారన్న ఆరోపణలకు, పదునుబెడుతున్న బీఆర్ఎస్.. అదానీతో చేసుకున్న 12,400 కోట్ల రూపాయల ఒప్పందాలు రద్దు చేసుకోవాలని గళమెత్తడం, రేవంత్ సర్కారుకు సంకటంగా మారింది.

యాదాద్రిలో అదానీ సిమెంట్ కంపెనీకి అనుమతి ఇచ్చినందుకే, ఆయన ప్రభుత్వానికి 100 కోట్ల విరాళం ఇచ్చారంటూ కొత్త లాజిక్కును తెరపైకి తెచ్చింది. నిజానికి యాదాద్రిలో అదానీ సిమెంట్ పరిశ్రమను స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దానివల్ల నీరు, గాలి కలుషితమయి, తమకు అపాయమని స్థానికులు చాలాకాలం నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా.. 2లో



మహిళా స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులు 03



బీసీల ద్రోహి జగన్ 03



పదిరోజులకో పసిబిడ్డ ప్రాణం పోతుంది 03



నువ్వు చక్రవర్తివా? 04



మహారాష్ట్ర ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన 'పవన్' 06



వర్గీకరణ అంటే ఇతరుల హక్కులను గుంజుకోవడం కాదు 04

## పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజా పాలన విజయోత్సవాలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రజాపాలన - విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సమీక్ష

హైదరాబాద్,మహానాడు: ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతా పండుగ వాతావరణం



వెల్లివిరిసేలా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో విజయోత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్ట బోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజాపాలన – విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై ముఖ్య మంత్రి సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ నెల 30వ తేదీన మహబూబ్నగర్‌లో రైతులకు అవగాహన కల్పించే రీతిలో రైతు సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జర పాలి. ఆ వేదికగా గ్రూప్ 4తో పాటు వివిధ రిక్రూట్ మెంట్ల ద్వారా ఎంపికైన 9 వేల మందికి నియామక పత్రాలు అందించాలి. డిసెంబర్ 1 వ తేదీ నుంచి శాఖల వారీగా నిర్దేశించిన మేరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు ఈ వారం రోజుల్లో జరిగేలా ప్రణాళికను రూపొందించాలి. తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికతో పాటు భవిష్యత్తు ప్రణాళికను ప్రజల

మిగతా.. 2లో

## అది ఫార్మాసిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్

- కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటు
- వామపక్ష నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్, మహానాడు: కొడంగల్‌లో ఏర్పాటుచేసేది ఫార్మాసిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ మాత్రమేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తనను కలిసేందుకు వచ్చిన

మిగతా.. 2లో



## 'మహా'లో 'పువ్వు' నవ్వింది!

- మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ క్లీన్‌స్వీప్
- 'మహాయుతి'దే మళ్లీ అధికారం
- అతిపెద్దపార్టీగా బీజేపీ
- జార్ఖండ్‌లో 'ఇండి'కూటమి గెలుపు
- చతికిలపడిన బీజేపీ
- సత్తా చాటిన ఏపీ-తెలంగాణ ఉప ముఖ్యమంత్రులు
- పవన్-భట్టికి దక్కిన అరుదైన గౌరవం

మహానాడు ప్రత్యేక ప్రతినిధి: అత్యంత ఉత్కంఠ రేపుతూ జరిగిన మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో.. అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్రలో 'పువ్వు' నవ్వింది. మహాయుతి కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న బీజేపీ, శాసనసభలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక జార్ఖండ్‌లో మాత్రం బీజేపీ ఆశలు ఫలించలేదు. అక్కడ ఇండి కూటమి గద్దెనెక్కింది. ఫలితంగా హేమంత్ సోరెన్ మరోసారి సీఎం అయేందుకు సిద్ధమవుతున్నారు.

288 సీట్లున్న మహారాష్ట్రలో బీజేపీ 132 స్థానాలు, మహాయుతిలో భాగస్వామ్య పార్టీ అయిన శివసేన (షిండే) 57,

మిగతా.. 4లో



## కేటీఆర్‌పై సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్

- అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు

హైదరాబాద్, మహానాడు: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. కేటీఆర్‌పై వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్ ఫైల్ చేశారు. అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు చేస్తుండడంతో తాను కోర్టుకెక్కినట్లు సృజన్ రెడ్డి వెల్లడించారు.

మిగతా.. 2లో

## రేవంత్ అబద్ధాలకు 'మహా' గుణపాఠం

- రేవంత్ అబద్ధాలు వినని మహారాష్ట్ర ఓటరు
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించారు
- తెలంగాణ ప్రజల రూ. 300 కోట్ల సొమ్ముతో రేవంత్ రెడ్డి చేసిన అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మలేదు
- రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్ధాలు, అసత్యాలు మాని ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, మహానాడు: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చెప్పిన అబద్ధాలకు అక్కడి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక్కడ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండానే అన్ని హామీలు

మిగతా.. 2లో



## రంగంలోకి సెబీ

- అదానీకి మరో షాక్
- గౌతం అదానీకి మరో షాక్..

అమరావతి, మహానాడు: సోలార్ పవర్ కాంట్రాక్ట్‌ల కోసం ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా ఇతర రాష్ట్రాల అత్యున్నత స్థాయి వ్యక్తులకు దాదాపు రూ. 2,200 కోట్ల లంచం ఇచ్చినట్లు అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీ సహా ఇతరులపై అమెరికాలో అభియోగాలు నమోదైన నేపథ్యంలో.. సెక్యూరిటీస్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) రంగంలోకి దిగింది. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ నుంచి గ్రాండ్ జ్యూరీ ఆదేశాలను అదానీ గ్రూప్ ఉల్లంఘించిందో, లేదో తెలుసుకునేందుకు సెబీ ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. లంచం ఆరోపణలపై అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ దర్యాప్తు సమాచారాన్ని సమగ్రంగా వెల్లడించడంలో అదానీ గ్రీన్ ఎనర్జీ విఫలమైందా అన్న విషయాన్ని తెలుసుకోవాలని స్టాక్ ఎక్స్‌చేంజ్ అధికారులను సెబీ కోరింది.

షేర్ల ధరలను ప్రభావితం చేయగలిగే సమాచారాన్ని తప్పనిసరిగా వెల్లడించాలన్న నిబంధనలను అదానీ గ్రూప్ ఉల్లంఘించిందా? అన్న కోణంలో విచారిస్తున్నట్టు తెలిసింది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 24, ఆగస్టు 2023 ‖




## కేటీఆర్‌పై సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్

**మొదటి పేజీ తరువాయి..**

అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్ వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభ మయ్యిందని, ఆ కంపెనీకి ఎండీగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టం చేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. అమృత్-2లో ప్యాకేజీ-1 కాంట్రాక్ట్‌ను ఏఎమ్ఆర్-శోధ-ఐహెచ్‌పీ జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నారని ఆయన తెలిపారు. జాయింట్ వెంచర్‌లో కేటీఆర్ చెబుతున్నట్లు శోధకు 80 శాతం కాకుండా, 29 శాతం మాత్రమే వాటా ఉందని సృజన్ రెడ్డి వెల్లడించారు.

అమృత్ పనులకు ఈ-టెండర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిచారని, పారదర్శక విధానంలోనే కేటాయింపులు జరిగినా కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. మాజీ మంత్రిగా కేటీఆర్‌కు టెండర్ల విధానంపై స్పష్టమైన అవగాహన ఉందని, అయినా తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఆయన తరచూ ఆరోపణలు చేస్తున్నారని సృజన్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

లీగల్ నోటీసులు ఇచ్చినా తీరు మార్చుకోనందుకే క్రిమినల్ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు సృజన్ రెడ్డి వెల్లడించారు.



పేదరికంతో బాధపడుతూ అనారోగ్యం బారినపడిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పంపిణీ చేశారు. అచ్చంపేట మండలంలోని 5 మందికి మంజూరైన 3,67,744 రూపాయల చెక్కులను నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

## పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజా పాలన విజయోత్సవాలు

మొదటి పేజీ తరువాయి..

ముందు ఆవిష్కరించాలి. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించాలి. ఈ మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో సచివాలయ పరిసరాలు, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించాలి. పరిసరాల్లో ఎగ్జిబిషన్ లాంటి వాతావరణం ఉండేలా వివిధ స్టాళ్లను ఏర్పాటు చేయాలి. మూడు రోజుల పాటు తెలంగాణ సంస్కృతి, కళారూపాలు ఉట్టి పడే కార్యక్రమాలతో పాటు మ్యూజికల్ షోలు, ఎయిర్ షో, కన్నుల పండువలా ఉండే డ్రోన్ షోలను నిర్వ హించాలి. రాష్ట్రమంతటా అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు నిర్వహించాలి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ వాతావరణం ఉట్టిపడాలి. డిసెంబర్ 9 న సచివాలయ ముఖద్వారం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలి.

ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులు, మేధా వులు, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధిం చిన వారందరినీ ఆహ్వానించాలి. ప్రతి నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున మహిళా శక్తి ప్రతినిధులను ఆహ్వానించి.. లక్ష మంది తెలంగాణ తల్లుల సమక్షంలో, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాద్ నగరంలో జరిగే ఉత్సవాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టాలి.

సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు , వేం నరేందర్ రెడ్డి , శ్రీనివాసరాజు , సీఎస్ శాంతికుమారి , డీజీపీ జితేందర్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అది ఫార్మాసిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్

**మొదటి పేజీ తరువాయి..**

సీపీఐ-సీపీఎం నేతలకు సీఎం ఈ స్పష్టత ఇచ్చారు. "నా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసు కోవడం నా బాధ్యత. అలాంటిది సొంత నియో జకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బందిపెడతా' అని ప్రశ్నించారు. కాలుష్య రహిత పరిశ్రమలే తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో యువత, మహిళకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉందని, ఆ మేరకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నానన్నారు.

ఈ సందర్భంగా భూసేకరణ పెంపు అంశాన్ని పరిశీలించాల్సిందిగా వామపక్ష నేతలు సూచించగా, రేవంత్ అందుకు సానుకూలంగా స్పందించారు. లగచర్ల సంఘటనకు సంబంధించి వామపక్ష నాయకులు సీఎంకు వినతిపత్రం సమర్పించారు.

## వినతులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తా

- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె:** ప్రజల నుంచి సమస్యల పరిష్కారం కోసం వచ్చే వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించడం జరిగింది. రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరాగా, ఓపికగా మంత్రి వారి సమస్యలను ఆలకించారు..





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు, యువకులు, వికలాంగులు తరలిరాగా.. వారి సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల సంతోషం వ్యక్తం చేశారు. అర్జీల స్వీకరణ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యాప్తంగా వచ్చిన పలువురు కార్యకర్తలు, నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆయా నాయకులు స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించడం జరిగింది.

## బనగానపల్లె జుర్రేరు వంతెన పనులను పరిశీలించిన మంత్రి జనార్దన్ రెడ్డి

**బనగానపల్లె:** పట్టణంలోని జుర్రేరు వంతెన పనులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నేడు పరిశీలించారు. బనగానపల్లె పాత బస్టాండ్ వద్ద జుర్రేరు వంతెన మరమ్మతు పనులను ఇటీవల చేపట్టడం జరిగింది. జుర్రేరు వంతెన పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని వంతెన మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సూచించారు.



# రేవంత్ అబద్ధాలకు 'మహా' గుణపాఠం

**మొదటి పేజీ తరువాయి..**

అమలు చేసినట్లు చేసిన దొంగ ప్రచారానికి మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని చెప్పారు. తెలంగాణ ప్రజల రూ. 300 కోట్ల సొమ్ముతో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చి మహారాష్ట్రలో తిమ్మిని బమ్మిని చేద్దామనుకున్న రేవంత్ ఆటలు సాగలేదన్నారు.

మహారాష్ట్రలో కాంగ్రెస్ ఘోర ఓటమి నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలు అంటించారు.

తెలంగాణలో ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని నెరవేర్చకుండానే మహారాష్ట్రలో మహిళలకు రూ. 3000 రూపాయలు ఇస్తామని నయవంచన చేసే కుట్రను ప్రజలు గుర్తుపట్టారని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్న తీరును మహారాష్ట్ర ప్రజలు గుర్తించారన్నారు. తెలంగాణలో ఏదో పొడిచేశామని రేవంత్ రెడ్డి చేసిన అబద్ధపు ప్రచారాలను మరాఠా ప్రజలు నమ్మలేదన్నారు.

మీ ప్రచారాలు, ప్రసంగాలు, బ్యాగులు, ఛాపర్లు అన్ని కూడా కాంగ్రెస్ ను ఘోర ఓటమి నుంచి కాపాడలేకపోయాయని విమర్శించారు. మహారాష్ట్రలో అదానీని గజదొంగగా అభివర్ణించి తెలంగాణలో అదే అదానీతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న విషయాన్ని ప్రజలు గుర్తించారని కేటీఆర్ అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి పదవికి న్యాయం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రిగా తన ప్రాథమిక కర్తవ్యంపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే పని మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి కి కేటీఆర్ సలహా ఇచ్చారు.

### రానున్నది ప్రాంతీయ పార్టీల శకమే

మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు, ప్రాంతీయ అస్తిత్వాలను చులకనగా చూసిన బీజేపీ రెండు జాతీయ పార్టీలను ప్రజలు తిరస్కరించారన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల ఫలితాల నాటి నుంచే దేశంలో సంకీర్ణ శకం మొదలైందని గుర్తు చేశారు. భవిష్యత్ లోనూ ఇదే ట్రెండ్ కొనసాగటం ఖాయమన్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు సొంతంగా ఏ రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు ఏర్పాటు చేసే పరిస్థితిలో లేవని కేటీఆర్ చెప్పారు.

జాతీయ పార్టీలకు అడ్డుగా నిలబడి రాష్ట్రాల అస్తిత్వం, అభివృద్ధి కోసం పోరాటం చేసే పార్టీలను వేధిస్తే ప్రజలే తిరగబడి బుద్ధి చెబుతామని జార్ఖండ్ ప్రజలు నిరూపించారన్నారు. హేమంత్ సోరెన్ ను వేధించిన కేంద్రానికి ఈ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారన్నారు. జార్ఖండ్ లో ఘన విజయం సాధించిన జార్ఖండ్ ముక్తి మోర్చా కు, ఆ పార్టీ అధ్యక్షులు హేమంత్ సోరెన్ కు కేటీఆర్ అభినందనలు తెలిపారు.

### ప్రాంతీయ పార్టీలతో అండతోనే మహారాష్ట్రలో బీజేపీ గెలుపు

మహారాష్ట్రలోనూ బీజేపీ గెలిచేందుకు ప్రాంతీయ పార్టీ నేతలు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లే కీలకమయ్యారన్నారు. ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యత పెరగడం దేశ సమాఖ్య స్ఫూర్తికి, రాష్ట్రాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. భవిష్యత్తులోనూ కేసీఆర్ లాంటి బలమైన ప్రాంతీయ నాయకులను ప్రజలు ఆశీర్వదించి, అండగా నిలిస్తే దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధి ఆ తీర్పు దోహదం చేస్తుందని చెప్పారు.

### కాంగ్రెస్ చేతగానితనంతోనే బీజేపీ పురోగతి

మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమితో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలహీన పడుతుందని కేటీఆర్ చెప్పారు. గతంలో హర్యానాలో, ఇప్పుడు మహారాష్ట్రలో గెలుస్తుంది అని భావించినప్పటికీ రెండు రాష్ట్రాల్లో ప్రజల మనసులను ఆ పార్టీ గెలుచుకోలేక పోయిందన్నారు.

తెలంగాణ, కర్ణాటకలో మోసాలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఏమాత్రం మంచి అభిప్రాయం లేదని తేలిపోయిందన్నారు. బీజేపీకి బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని దయనీయ పరిస్థితిలో ఆ పార్టీ ఉందని చెప్పారు.

కేవలం కాంగ్రెస్ చేతగానీ, అసమర్థ విధానాల కారణంగానే బీజేపీ మనుగడ కొనసాగుతుందని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు బలంగా లేని చోట మాత్రమే బీజేపీ గెలుస్తుందన్నారు. తమ చేతగాని తనాన్ని, అసమర్థతను గుర్తించాల్సింది పోయి ఇప్పటికీ సిగ్గు లేకుండా ప్రాంతీయ పార్టీలను ఎలా అంతం చేయాలన్న కుట్రపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టిందని మండిపడ్డారు. ప్రాంతీయ పార్టీలను లేకుండా చేయాలన్న కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు...బీజేపీ తక్కువ కాదన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి దేశంలో ప్రాంతీయ పార్టీలు ఉండొద్దన్నట్లుగా కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ లు ఎన్ని కుట్రలు చేసిన ప్రాంతీయ పార్టీలను ఏమీ చేయలేరన్నారు.

# అదానీ..షిర్డిసాయిపై వేటే..రైటు

**మొదటి పేజీ తరువాయి..**

అయితే పీసీబీ, రెవిన్యూ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణను తూతూమంత్రం చేసి, అక్కడ అదానీ సిమెంట్ కంపెనీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.

ఇప్పుడు అదానీ అమెరికా స్థాయిలో ముద్దాయిగా నిలవడం, రేవంత్ రాజకీయ ప్రత్యర్థులకు బ్రహ్మాస్త్రంగా పరిణమించింది. దానితో అదానీతో ఒప్పందం కొనసాగించే అంశం రేవంత్ సర్కారుకు ప్రతిష్ఠగా మారింది. 'ఒకవైపు అదానీని రాహుల్ విమర్శిస్తారు. మరోవైపు అదే అదానీకి రేవంత్ ప్రాజెక్టులు కట్టబెడతార'ంటూ, ఇప్పటికే కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. దీనితో అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవడం రేవంత్ సర్కారుకు సవాలుగా పరిణమించింది. 'అదానీతో మీకు లాలూచీ లే పోతే ఆయనతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాల'ని విపక్షం మెలిక పెట్టడమే దానికి కారణం.

అటు ఏపీలో పరిస్థితి తెలంగాణకు భిన్నం. రేవంత్ సర్కారు, అదానీతో 12,400 కోట్ల ఒప్పందమన్నా చేసుకుంది. కానీ కూటమి సర్కారు గత ఆరునెలల కాలంలో అదానీతో ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు. గజం భూమి కూడా కేటాయించలేదు. అయినా సంకట పరిస్థితి ఎదుర్కొంటోంది. అదే విశేషం.వచిత్రం! జగన్ జమానాలో అదానీకి అక్షరాలా 2,76,333 కోట్ల రూపాయల ఖరీదైన ప్రాజెక్టులు కట్టబెట్టారు.

### కేశవ్ బయటపెట్టిన అదానీ లెక్క ఇదీ.. మరి కేశవ్ ఎక్కడ?

కాగా అదానీ కంపెనీతో జగన్ సర్కారు కుదుర్చుకున్న సౌరవిద్యుత్తు ఒప్పందాల వల్ల.. ప్రజలపై 25 ఏళ్లపాటు పడే భారం అక్షరాలా 1.10లక్షల కోట్లు. అంటే ప్రతి మనిషిపై పడే భారం 62 రూపాయలన్నమాట.



అదానీ కరెంటుతో లక్షా 20 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుందని అప్పట్లో పీఏసీ చైర్మన్‌గా ఉన్న పయ్యావుల కేశవ్, ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఆందోళన వ్యక్తం చేశారు. "రాజస్థాన్‌లో ఉత్పత్తి చేసే ఆ కరెంటు మనకు 4 రూపాయల 50 పైసలుకు ఇస్తున్నారు. అసలు ధరలు దిగి 2 రూపాయలకే ఇస్తుంటే అంత ఎక్కువకు కొనడం ఎవరికోసం? ధర ఎక్కువగా ఉన్నందుకే అదానీ పవరును ఎవరూ కొనడం లేదు. సెప్టెంబర్ 15న సెకీ లేఖ రాస్తే, జగన్ ప్రభుత్వం మరుసటిరోజునే ఆమోదించింది. ఇది రైతుల స్కీం కాదు. అదానీ స్కాం" అంటూ కేశవ్ గణాంకాలతో విరుచుకుపడ్డారు. కానీ ఇప్పుడు ఆర్థికమంత్రిగా ఉన్న అదే కేశవ్ మాత్రం, దీనిపై మౌనంగా ఉండటంపై విస్మయం వ్యక్తమవుతోంది. ఇప్పుడు అదానీతో ఒప్పందాన్ని గుర్తుచేసి, వాటి వల్ల రాష్ట్ర ఖజానాపై పడుతున్న భారాన్ని వివరించి వాటిని రద్దు చేయాలని సూచించాల్సిన కేశవ్.. ఏ కారణంతో మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదంటున్నారు.

పోర్టుల నుంచి స్మార్ట్‌మీటర్ల వరకూ అదానీ కంపెనీకే ధారాదత్తం చేసింది. థర్మల్ కేంద్రాలకు బొగ్గుసరఫరా టెండర్లు, పంప్‌డ్ స్టోరేజీ విద్యుత్ ప్రాజెక్టులు, డేటా సెంటర్లు, సౌరవిద్యుత్ ప్రాజెక్టులను అప్పనంగా అదానీకే రాసిచ్చేసిన జగన్ సర్కారుపై, అప్పట్లో కూటమి విరుచుకుపడింది.

తొలుత గతంలో కూటమి సర్కారు అదానీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని కుదించి, హడావిడి చేసిన జగన్ సర్కారు.. తర్వాత 'అసలు అదానీ తప్ప మరెవరూ ఏమీ చేయలేరన్నంతగా', అన్నీ ఆ కంపెనీలకే ధారాదత్తం చేసింది. చివరకు ప్రైవేటు వ్యక్తుల చేతిలోని పోర్టులను బెదిరించి మరీ.. ఆ కంపెనీకి కట్టబెట్టిన వైనంపై అప్పట్లో టీడీపీ విరుచుకుపడి, దానిని నానా యాగీ చేసింది.

విశాఖలో అదానీ డేటాసెంటర్‌కు 3058 కోట్ల ఖరీదైన 190 ఎకరాలు కట్టబెట్టినా, అక్కడ పనిమొదలైన దాఖలాలు లేవు. దానితో ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలన్న డిమాండ్ ఇప్పుడు తెరపైకి వస్తోంది.

జగన్ సాయంతో కృష్ణపట్నం పోర్టులో 75 శాతం వాటాను దక్కించుకునేందుకు, బెదిరింపులకు పాల్పడిందని కూటమి నేతలు ఆరోపించారు. డివిఎస్ రాజును బెదిరించి, గంగవరం పోర్టును ప్రభుత్వ ఈక్విటీని అదానీకి 645 కోట్లకు అమ్మడంపై కూటమి విరుచుపడింది.

3700 మెగావాట్ల పీఎస్‌పీ ప్రాజెక్టులను ధారాదత్తం చేసిన జగన్ సర్కారు.. ఏపీలో 10 వేల మెగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టులు కట్టబెట్టింది. విజయనగరం జిల్లా రైవాడ వద్ద 1000 మెగావాట్లు, కడప జిల్లా గండికోట రిజర్వాయర్ వద్ద 1000 మెగావాట్లు, అనకాపల్లి జిల్లా పెదకోట రిజర్వాయర్ వద్ద 1500 మెగావాట్లు, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద 500 మెగావాట్లు, మన్యం జిల్లా కురుకుర్తి వద్ద 1200 మెగావాట్లు, కర్రిపలస వద్ద 1000 మెగావాట్ల పీఎస్‌పీ ప్రాజెక్టులను, అదానీ కంపెనీకి కట్టబెట్టింది.

సహజంగా ఒక కంపెనీకి ఇన్నేళ్ల నిర్దిష్ట కాలపరిమితితో, ప్రాజెక్టులు పూర్తి చేయాలని షరతు ఉంటుంది. లేకపోతే ప్రభుత్వం వారికి నోటీసులిచ్చి.. సదరు కంపెనీలకు ఇచ్చిన భూములు, రాయితీలు, వెసులుబాట్లను రద్దు చేసే అధికారం ఉంటుంది. మరి అదానీ ఐదేళ్లలో ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఏ ఒక్క ఒప్పందాన్నీ అమలుచేయనప్పుడు, వాటిని రద్దు చేసి తన చిత్తశుద్ధి చాటుకోవడం అనివార్యంగా మారింది. పైగా ఇప్పుడు అదానీ అంతర్జాతీయ ముద్దాయిగా నిలబడ్డ నేపథ్యంలో.. ఏపీలో ఆయన కంపెనీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయడం ద్వారా, రాష్ట్రంపై పడ్డ మచ్చను తొలగించాలన్న డిమాండ్ కూటమిలోనే వినిపిస్తోంది.

మరోవైపు అదానీ-మోదీ బంధం బహిరంగమైన నేపథ్యంలో.. కాంగ్రెస్, వామపక్షాలు ఏపీలో అదానీతో జగన్ సర్కారు కుదుర్చుకున్న ఒప్పందాలు, రద్దు చేయాలన్న డిమాండ్‌కు పదును పెడుతున్నాయి. ఒకవేళ అదానీ కంపెనీలతో ఒప్పందాలు రద్దు చేసుకోకపోతే.. కూటమిపై మోదీ ఒత్తిళ్ల కారణంగానే రద్దు చేయడం లేదన్న అనవసర నిందలు ఎదుర్కోవలసి వస్తుందని కూటమి నేతలు ఆందోళన చెందుతున్నారు.

'మనం అదానీ కంపెనీలకు గజం భూమివ్వలేదు. అలాంటప్పుడు భయపడటం ఎందుకు? పైగా జగన్ జమానాలో ఇచ్చిన భూములను రద్దు చేస్తే, కూటమి క్యాడర్‌లో మనం ఒక విశ్వాసం నెలకొల్పవచ్చు. ఇప్పటికే పులివెందుల కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చేశామని, జగన్ హయాంలో కీలకపాత్ర పోషించిన అధికారులకే పోస్టింగులిచ్చామన్న విమర్శలు ఎదుర్కొంటున్నాం. ఈ సమయంలో అదానీతో జగన్ చేసుకున్న ఒప్పందాలు రద్దు చేసుంటేనే, మనపై క్యాడర్‌లో విశ్వసనీయత పెరుగుతుంద'ని ఒ మాజీ మంత్రి విశ్లేషించారు.

స్మార్ట్‌మీటర్ల టెండరూ అదానీ, షిర్డిసాయికే

రాష్ట్రంలోని అన్ని ప్రధాన వనరులనూ అదానీకే కట్టబెట్టిన జగన్ సర్కారు.. చివరకు స్టార్టుమీటర్లనూ అదానీ, షిర్డిసాయి కంపెనీలకే ధారాదత్తం చేసింది. వాణిజ్య, పారిశ్రామిక కనెక్షన్లకు పిలిచిన టెండర్లలో ఎల్ 1, ఎల్-2గా వచ్చిన ఆదానీ, షిర్డిసాయి కంపెనీలకు నెలకు 92 రూపాయల చొప్పున 27.68 లక్షల విద్యుత్ కనెక్షన్లకు స్మార్టుమీటర్ల ఏర్పాటు, నిర్వహణ బాధ్యత ఇచ్చింది. ఫలితంగా ఒక్కో వినియోగదారుడు దీనికి నెలకు 108 రూపాయలు భరించాల్సి ఉంటుంది. దీనిని గతంలో కూటమి వ్యతిరేకించడం గమనార్హం. కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రానికి.. 7.5 లక్షల విదేశీ బొగ్గును టన్నుకు 13,100 రూపాయల చొప్పున సరఫరా చేసే కాంట్రాక్టును అదానీ కంపెనీ దక్కించుకుంది. ఇప్పుడు ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తారా? లేదా? అన్నది చూడాలి.

### 'షిర్డిసాయి' మీటర్ల కొను'గోల్‌మాల్'పై విచారణ ఎప్పుడు?

జగన్ జమానాలో విద్యుత్ శాఖను అడ్డగోలుగా దోచుకున్న సంస్థల్లో షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ ఒకటి. అది స్వయంగా జగన్ బినామీ కంపెనీయేనంటూ సోమిరెడ్డి, పట్టాభి, నీలాయపాలెం విజయకుమార్ కొన్ని డజన్ల సార్లు ప్రెస్‌మీట్‌లో ఆరోపించారు. ఆ మేరకు జగన్ సర్కారు అడ్డదారిలో షిర్డిసాయికి కట్టబెట్టిన భూములు, స్మార్టుమీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల జాబితాను మీడియాకు విడుదల చేసింది. స్మార్టుమీటర్ల ప్రాజెక్టు ద్వారా షిర్డిసాయికి 6,888 కోట్ల ప్రజధనాన్ని అప్పనంగా అర్పించిన వైనం, అప్పట్లో పెనుదుమారం సృష్టించింది. టెండరు నిబంధనలు మార్చేసి ఆఫీస్‌నోట్ ద్వారా వందల కోట్లు చెల్లించింది. 18,58,587 కనెక్షన్లకు రు.1,421,30 కోట్ల రూపాయలు షిర్డిసాయికి అప్పనంగా దోచిపెట్టింది.

అయితే విచిత్రంగా అసలు స్మార్టుమీటర్లే లేకుండా.. వాటికి అమర్చేందుకు డిస్కంలు విడిభాగాలు కొనుగోలు చేయడం విశేషం. ఎన్నికల ముందు ఆ అనుబంధ పరికరాలను లారీల్లో తెచ్చి పడేసి వెళ్లాయి. అయితే కాంట్రాక్టర్లకు నిబంధనల ప్రకారం.. విడిభాగాలు సరఫరా చేసిన తర్వాత 50 శాతం, బిగించిన తర్వాత 30 శాతం బిల్లు చెల్లించాల్సి ఉండగా.. జగన్ సర్కారు అందుకు భిన్నంగా, 80 శాతం బిల్లులను అప్పడే చెల్లించడం విచిత్రం.

నిజానికి వాటి మార్కెట్ ధరల ఖర్చు 1,071 కోట్లు కాగా, షిర్డిసాయికి అదనంగా 922 కోట్లు అదనంగా చెల్లించిందంటే.. జగన్ జమానాలో షిర్డిసాయి ఏ స్థాయిలో వెలిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. అప్పుడు-ఇప్పుడు ఇంధన శాఖను వెలిగిస్తున్న ఒక ఐఏఎస్ అధికారి చల్లని చూపులతోనే.. షిర్డిసాయికి కాంట్రాక్టులు, బిల్లులు వాయువేగంతో దక్కినట్లు, ఎప్పటినుంచో ప్రచారంలో ఉంది.

ప్రభుత్వం మారినా సదరు అధికారి.. ఇంకా అదే శాఖలో కొనసాగడం బట్టి, ఆయన ఎంత బలవంతుడో, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో నిష్ణాతుడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నది అధికారుల వ్యాఖ్య. సదరు ఐఏఎస్ అధికారికి త్వరలో సీఎస్ పదవి కూడా ఇస్తారన్న ప్రచారం అధికార వర్గాల్లో వినిపిస్తోంది.

గత ఐదేళ్లలో షిర్డిసాయి నుంచి జగన్ ప్రభుత్వం 2 లక్షల 40 వేల ట్రాన్స్‌ఫార్మార్లు.. అవసరం లేకపోయినా కొనుగోలు చేసింది. ఫలితంగా ప్రజలపై 2,700 కోట్ల రూపాయల భారం పడటం దారుణం. అవసరం లేకపోయినా ట్రాన్స్‌ఫార్మన్లు కొనుగోలు చేయడంతో.. వాటిని దాచిపెట్టే స్థలం లేక విద్యుత్‌శాఖ కార్యాలయాల ఆవరణలో గుట్టలుగా పోసిన వైనం, అప్పట్లో మీడియాలో చర్చనీయాంశమయింది. ఇప్పుడు వారెంటీ పెద్ద సమస్యగా మారింది.

ఒక్కో డిస్కం సగటున 80 వేల ట్రాన్స్‌ఫార్మర్లు, షిర్డిసాయి నుంచి కొనుగోలు చేసింది. దానిపై విమర్శలు చెలరేగడంతో.. ఆధునీకరణ పేరుతో, ఏర్పాటుచేసి పదేళ్లు కూడా కాని ట్రాన్స్‌ఫార్మర్లను మార్చి.. కొనుగోలు చేసిన షిర్డిసాయి ట్రాన్స్‌ఫార్మార్లు బిగించింది. అందుకు డిస్కంలు చేసిన ఖర్చు 2,700 కోట్ల రూపాయలు. మళ్లీ ఇది వినియోగదారులకు చేతిచమురు వ్యవహారం.

### విద్యుత్‌మంత్రి.. కింకర్తవ్యం?

కొత్తగా తెరపైకి వచ్చిన అదానీ కుంభకోణం-పాతదయిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ అక్రమాలపై.. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న ఆసక్తినెలకొంది. నిజానికి దీనిపై నేరుగా నిర్ణయం తీసుకునే అవకాశం-అధికారం మంత్రికి లేకపోయినప్పటికీ.. కనీసం ఇప్పటిదాకా ఈ అంశాలపై మంత్రి హోదాలో సమీక్ష నిర్వహించకపోవడమే ఆశ్చర్యం. అదానీతో కుదుర్చుకున్న ఒప్పందాలపై ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. ఎందుకంటే రాజకీయ-సాంకేతిక అంశాలతోపాటు, రాష్ట్ర ప్రయోజనాలు-ప్రతిష్ఠ వ్యవహారం ముడిపడి ఉంది.



అందువల్ల అదానీ అంశాన్ని పక్కకుపెడితే.. కనీసం షిర్డిసాయి ఎలక్ట్రిక ల్స్ అంశంపై మంత్రి ఇప్పటివరకూ, ఒక్క సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేకపోవడమే ఆశ్చర్యం. ఎందుకంటే విపక్షంలో ఉన్నప్పుడు షిర్డిసాయి కంపెనీపై.. తమ పార్టీ నాయకులే ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో, వాటి నిగ్గుతేల్చడం మంత్రి బాధ్యత అని పార్టీ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. అసలు షిర్డిసాయి కంపెనీకి ఎంత చెల్లించారు? ఇంకా ఎంత చెల్లించాలి? ఆ కంపెనీ సరఫరా చేసిన ట్రాన్స్ ఫార్మర్ల నాణ్యత, వారెంటీపై విజిలెన్స్ విచారణకు ఆదేశించాలా? వద్దా? అనే కీలక అంశాలపై మంత్రి హోదాలో సమీక్ష నిర్వహించాల్సి ఉంది.

25 కెవిఏ కెపాసిటీ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు 1,39,999 రూపాయలు డిస్కంలు చెల్లించాయి. అయితే ఇదే ట్రాన్స్‌ఫార్మర్లు తెలంగాణ డిస్కంలు 70 వేలకు కొనుగోలు చేయడం విచిత్రం. అసలు హర్యానా, తెలంగాణ డిస్కంలు కొనుగోలు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల ధరల కంటే, జగన్ సర్కారు షిర్డిసాయికి అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేశాయి.

ఇక జగన్ జమానాలో షిర్డిసాయి కంపెనీకి, అడ్డగోలుగా కట్టబెట్టిన ప్రభుత్వ భూములపై కూటమి ఆరోపణలు గుప్పించింది. ఆ కంపెనీకి ఎక్కడెక్కడ భూములు కేటాయించిందన్న వివరాలు వెల్లడించి, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేసింది. తాము అధికారంలోకి వస్తే ఆ భూముల కేటాయింపులు రద్దు చేస్తామని, షిర్డిసాయి కంపెనీ కొనుగోలు, ఒప్పందాలపై విజిలెన్స్-న్యాయ విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఆరునెలలయినప్పటికీ, అది కార్యరూపం దాల్చకపోవడంపై కూటమి వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది.

ట్రాన్స్‌ఫార్లర్ల కొనుగోలుతో ఖజానాను ఊడ్చేసిన షిర్డిసాయి కంపెనీకి.. జగన్ కంపెనీ క్వార్ట్‌జైట్ గనుల కోసం ఓర్వకల్లు వద్ద 42 హెక్టార్ల భూమిని 20 ఏళ్ల లీజుకు ఇవ్వడం విశేషం. ఇలా 3 లీజు భూమిని షిర్డిసాయికి కట్టబెట్టడం ద్వారా, ఆ కంపెనీతో తన అనుబంధం చాటుకుంది. మరి షిర్డి సాయి కంపెనీకి కట్టబెట్టిన ఈ లీజు భూములను కూటమి సర్కారు రద్దు చేస్తుందా? లేదా? అన్నదే ఇప్పుడు అందరి ఉత్కంఠ.

జనం గుండె చప్పుడు

# మహానాడు

03

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 24, ఆగస్టు 2023






తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదును వేగవంతం చేయడంపై, రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండల టీడీపీ నాయకులతో, మండలం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ

## పదిరోజులకో పసిబిడ్డ ప్రాణం పోతుంది



- ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం సరికాదు
- తక్షణమే మరణించిన 42 మంది పిల్లల కుటుంబ సభ్యులకు రూ 10 లక్షల నష్టపరిహారం అందించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్
- నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మహానాడు:

పది రోజులకో పసిబిడ్డ ప్రాణం పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పసి బిడ్డల ప్రాణాలను ప్రాధాన్యతగల అంశంగా స్వీకరించి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు ఏ ఒక్క పాఠశాలను చూసినా ఏదో ఒక సంఘటన జరిగిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల వ్యవస్థ ధ్వంసమైన పరిస్థితి కనిపిస్తోందని స్పష్టం చేశారు. మరణించిన 42 మంది పిల్లల కుటుంబ సభ్యులకు రూ 10 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను, ఆమె కుటుంబ సభ్యులను శనివారం నాడు ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ... తరుచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండడం చాలా బాధాకరమని అన్నారు. శైలజ ఇంకా కూడా వెంటిలెటర్ పై ఉన్నట్లు తెలియజేశారు. పసిబిడ్డల ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం పట్టనట్టు ఉండడం సరికాదని సూచించారు.

“ప్రభుత్వం వచ్చి 11 నెలలు అవుతుంది, సగటున నెలకు ముగ్గురు చొప్పున ఇప్పటి వరకు 42 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బిడ్డలు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆహారం విషతుల్యమయ్యి మరణించారు. సగటున పదిరోజులకు ఒక పసి ప్రాణాన్ని ప్రభుత్వం పొట్టన పెట్టుకుంటోంది” అని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సంక్షేమ శాఖలు కూడా ముఖ్యమంత్రి వద్ద ఉండడం వల్ల సమయం వెచ్చించలేకపోతున్నట్లు కనిపిస్తోందన్నారు. కనీసం పది నిమిషాల సమయాన్ని కేటాయించి సమీక్ష చేస్తే పసి ప్రాణాలను కాపాడే పరిస్థితి ఉంటుందని సూచించారు.

నారాయణపేట హాస్టళ్లో విషతుల్య ఆహారం తినడం కారణంగా పిల్లలు అనారోగ్యం పాలైన తర్వాత ముఖ్యమంత్రి సమీక్ష చేసిన మరునాడే అలాంటి మరో సంఘటన జరగడం ఆందోళనకరమన్నారు. పిల్లలు కూడా ధర్నా చేస్తున్నారని గుర్తు చేశారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదవే పిల్లలు ఐఐటీ, ఐఐఎంకు వెళ్లాలా లేకపోతే ఎవరెస్టు అధిరోహించాలా అన్న ఉన్నతమైన ఆశయాలు, లక్ష్యాలతో వెళ్లిన సందర్భాన్ని తెలంగాణ సమాజం చూసిందని గుర్తు చేశారు.

## మహిళా స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులు

- నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి
- 1389 కొత్త బస్సుల కొనుగోలు
- టీజీఎస్ఆర్టీసీ పనితీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

మహానాడు:

హైదరాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పనితీరుపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, కొత్త బస్సుల కొనుగోలు, లాజిస్టిక్స్, ఆర్థిక పరమైన అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని ఆర్టీసీ సమర్థవంతంగా అమలు చేస్తోందని, సంస్థలోని ప్రతి ఒక్క సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

ఈ పథకంలో భాగంగా ఈ నెల 20 వరకు 111 కోట్ల జీరో టికెట్లకు సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3747 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన టికెట్ల రీయింబర్స్ మెంట్‌ను ఆర్టీసీకి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందని వివరించారు.

మహాలక్ష్మి పథకం వల్ల గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందని, రాష్ట్ర ప్రజా రవాణా వ్యవస్థకు ఇది శుభసూచకమని అన్నారు. ఈ పథకం అమలుకు ముందు 69 శాతంగా ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్).. ప్రస్తుతం 94 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు. మొత్తం ప్రయాణికుల్లో 65.56 శాతం మహిళలే ఉంటున్నారని వివరించారు.

ఈ పథకాన్ని వినియోగించుకుంటోన్న మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుకు



ప్రణాళికను రూపొందించుకోవాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 1389 కొత్త బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసిందని తెలిపారు. మొదటి విడతలో మహబుబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మండల సమాఖ్యకు ఒక్కటి చొప్పున అద్దె బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలోని బస్ స్టేషన్లను ఆధునీకరించాలని సూచించారు. ఇటీవల ప్రారంభించిన కార్గో హోం డెలివరీని సదుపాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మరణించిన, మెడికల్ అన్‌ఫిట్ అయిన సిబ్బంది జీవిత భాగస్వాములకు, పిల్లలకు ఇచ్చే కారుణ్య ఉద్యోగాల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

## తుంగభద్ర డ్యాం గేట్ల మార్పునకు గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్,మహానాడు:

తుంగభద్ర డ్యాం గేట్లను మార్చాలన్న తుంగ భద్ర బోర్డు ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ అధికారులు అంగీకరించారు. కానీ, గేట్ల ఎత్తు పెంచడం వల్ల డ్యాం నిల్వ సామర్థ్యం పెరగకుండా చూడాలని తెలంగాణ అధికారులు చేసిన ప్రతిపాదన కు బోర్డు అంగీకరించింది. కొత్త గేట్లు అమర్చాలని నిపుణుల కమిటీ నివేదికను బోర్డు సమావేశంలో సభ్య కార్యదర్శి ఓఆర్కే రెడ్డి ప్రవేశ పెట్టారు. దీనిని మూడు రాష్ట్రాల అధికారులు ఆమోదించారు. దశల వారీగా గేట్లను మార్చాలని అధికారులు నిర్ణయించారు.



## రైతు సదస్సుపై సర్కారు దృష్టి



- బహిరంగసభలా కాదు.. అవగాహనసదస్సులా నిర్వహిద్దాం
- వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్,మహానాడు:

ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్ నగర్ లో జరుగనున్న రైతు సదస్సు పైన ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని రైతులందరూ మహబూబ్నగర్లో ఏర్పాటు చేసే సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

మహబూబ్ నగర్ రైతుల సభను బహిరంగ సభలా కాకుండా.. రైతులకు అవగాహన కల్పించే సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులు, మెళకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశు సంవర్ధక శాఖల అధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాట్లు చేయాలని సూచించారు.

యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడేందుకు అందుబాటులోకి వచ్చిన వివిధ కంపెనీ వినూత్న ఉత్పాదనలన్నీఇక్కడ స్టాళ్లల్లో ఉంచాలని సీఎం సూచించారు. అధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు.. అన్నింటినీ అక్కడ ప్రయోగాత్మక ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

రైతులందరూ 30న జరిగే సభకు అప్పటికప్పుడు వచ్చి వెళ్లే విధంగా కాకుండా, రైతులకు అవగాహన కల్పించేలా మూడు రోజుల పాటు మహబూబ్నగర్ రైతు సదస్సు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. 28వ తేదీ నుంచే ఈ స్టాళ్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.

దీంతో రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

కొన్నిచోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో పేర్ల తప్పులు, కుటుంబాల నిర్ధారణ కారణాలతో కొందరికి రుణమాఫీ జరగ లేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివేదికను అందించారు.

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. సీఎంవో స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### హైదరాబాద్‌కు 20 టీఎంసీల గోదావరి జలాలు

- నివేదికకు సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగు నీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించడానికి సంబంధించి సమగ్రమైన నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు వచ్చే నెల 1వ తేదీ వరకు టెండర్ల ప్రక్రియకు కార్యాచరణను రూపొందించాలని చెప్పారు.

జంట నగరాల తాగు నీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలింపు అంశంపై జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి నీటి పారుదల శాఖ, జల మండలి అధికారుల సమావేశంలో సమీక్షించారు.

హైదరాబాద్ తాగు నీటి అవసరాల కోసం కొండ పోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపు ప్రణాళికలపై నివేదిక తయారు చేయాలని సూచించారు. నీటి లభ్యత, ఏ ప్రాజెక్టు నుంచి ఎంత మేరకు నీటిని తరలించాలి, ఎంత ఖర్చవుతుందన్న విషయాలపై పూర్తి అధ్యయనం జరగాలని ఆదేశించారు. ఈ విషయంలో మిషన్ భగీరథ అధికారులతో కూడా సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

## బీసీల ద్రోహి జగన్



- బీసీలంతా ఐక్యంగా ఉందాం
- మంత్రి సవిత పిలుపు
- టీడీపీతోనే వెనకబడిన వర్గాలకు గుర్తింపు
- బీసీల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం
- కర్నూల్‌లో బీసీ శంఖారావం వనభోజన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి సవిత

కర్నూలు,మహానాడు:

అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న బీసీలు ఐక్యత సాధిద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. కర్నూల్ లో శనివారం నిర్వహించిన బీసీ శంఖారావం వనభోజన మహోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. అన్న ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తరవాతే బీసీలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు లభించిందన్నారు. బీసీలను రాజ్యాధికారంలో



భాగస్వాములు చేసిన అన్న ఎన్టీఆర్ దేనన్నారు.

తన తండ్రి రామచంద్రారెడ్డి సాధారణ పూల వ్యాపారి అని, ఆయనకు ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేసే అవకాశమిచ్చారని అన్నారు.

టీడీపీ ప్రోత్సాహంతో తన తండ్రి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరూ చేపట్టనన్ని శాఖల మంత్రిగా పనిచేశారన్నారు. బీసీ నేతలైన కింజరాపు ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, తెలంగాణగాకు చెందిన దేవందర్ గౌడ్ వంటి ఎందరో ఉద్దండు నేతలను రాష్ట్రానికి అందించిన ఘనత కూడా ఎన్టీఆర్ దేనన్నారు.

ఆయన బాటలో పయనిస్తూ పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు తన ప్రభుత్వాల్లో బీసీలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, అటు రాజకీయంగా, ఇటు ఆర్థికంగా బలోపేతమయ్యేలా బీసీలకు చంద్రబాబు అండగా ఉంటున్నారన్నారు. ప్రస్తుత క్యాబినెట్ లో తనతో సహా ఎనిమిది మంది బీసీ బిడ్డలకు మంత్రులుగా కీలక బాధ్యతలను చంద్రబాబు అప్పగించారన్నారు. అందుకే బీసీలంటే టీడీపీ...టీడీపీ అంటేనే బీసీలని అన్నారు.

### బీసీల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం

గడిచిన 5 ఏళ్లలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన నాటి నుంచే సీఎం చంద్రబాబునాయుడు బీసీల అభ్యున్నతి కోసం ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.39 వేల కోట్లు కేటాయించారన్నారు. స్వయం ఉపాధి కోసం 7 బీసీ కార్పొరేషన్లకు రూ.10 వేల కోట్లకు నిధులు మంజూరు చేశారన్నారు.

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి నిధులు కేటాయించారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ సంతకం చేశారన్నారు. మెగా డీఎస్సీకి సన్నద్ధమయ్యే బీసీ బిడ్డల కోసం బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లను 26 జిల్లాల కేంద్రాల్లోనూ ఏర్పాటు చేశామన్నారు. జనాభాలో సగ భాగం ఉన్న బీసీలను చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యంతో అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. బీసీ కార్పొరేషన్ల పాలక మండళ్లకు విధులతో నిధులు కూడా కేటాయించామన్నారు. ఇలా ప్రతి అడుగులోనూ బీసీలకు మేలు కలిగేలా సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని మంత్రి సవిత కొనియాడారు.

### బీసీల ద్రోహి జగన్

గత 5 ఏళ్లలో ఉద్యోగాల కల్పన లేక, ఉపాధి లేక బీసీ బిడ్డలు ఎందరో తీవ్ర నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయం శాసనమండలి దృష్టికి తీసుకొస్తే...ఒక బీసీ మహిళ తమ తప్పులను ఎత్తిచూపడమా..? అని తనను మాట్లాడకుండా అడ్డుకోవాలని వైసీపీ నాయకులు చూశారన్నారు. బీసీ యువతకు చేసిన ద్రోహాన్ని రాష్ట్ర ప్రజలకు దృష్టికి తీసుకురావడం తప్పా..? అని ప్రశ్నించారు. బీసీల ద్రోహి జగన్ రెడ్డి అని మండిపడ్డారు.

### ఐక్యతతో ముందడుగు వేద్దాం

అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో నేడు ఎందరో బీసీ బిడ్డలు ప్రజాప్రతినిధులుగా, ఉన్నతాధికారులుగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నరని మంత్రి సవిత తెలిపారు. బీసీలంతా ఐక్యంగా ఉంటే మరింత అందలం ఎక్కడం ఖాయమని తెలిపారు. గడిచిన ఎన్నికల ముందు కర్నూలులో టీడీపీ అబ్జర్వర్‌గా పనిచేసిన రోజులను మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆనాడు తనకు అండగా నిలిచిన నాగేశ్వరరావుయాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. తనను ఏ సమయంలోనైనా ఎప్పుడైనా..ఎక్కడైనా కలవొచ్చని మంత్రి సవిత తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకుడు ఆర్ కృష్ణయ్య, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ కర్నూలు ఎంపీ బస్తి నాగరాజు మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ గారు మాజీ జెడ్పిటిసి బత్తిని వెంకటరాముడు రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రమ్మ తుగ్గలి నాగేంద్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీ గారు పలువురు టీడీపీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టు వదలని ‘విక్రమార్కుడు’

- జార్ఖండ్‌లో కాంగ్రెస్ కూటమి ముందంజ
- 81 స్థానాలకు గాను 49 స్థానాల్లో ముందంజ
- ఫలించిన భట్టి విక్రమార్క కృషి
- ఏఐసీసీ సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపైనర్‌గా తీవ్రంగా శ్రమించిన భట్టి
- జార్ఖండ్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ముమ్మర ప్రయత్నాలు
- రాజ్యాంగ పరిరక్షణ.. స్థానిక మైనింగ్, ఇతర వనరులు స్థానికులకే దక్కాలి అన్న రెండు అంశాలు ప్రధానంగా భట్టి విస్తృత ప్రచారం.. అవే గెలుపుకు పునాదులు

హైదరాబాద్, మహానాడు:

పట్టు వదలని విక్రమార్కుడు భట్టి.. 40 ఏళ్ల కాంగ్రెస్ రాజకీయం, 20 ఏళ్ల పైబడి ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా సుదీర్ఘ ప్రయాణం. ఎక్కడ, ఎప్పుడు ఓటమి ఎరగని ధీరత్వం. కాంగ్రెస్ భావజాలాన్ని నూటికి నూరు శాతం పనికి పుచ్చుకున్న వారు. ఆయన క్రమశిక్షణ, పట్టుదల, ఆచితూచి వ్యవహరించే శైలి, ఉన్నత విద్యావంతుడు, బహుభాషా ప్రవీణుడు, అన్నిటికీ మించి అధిష్టానంపై అచంచల విశ్వాసం.

మొత్తంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భట్టి విక్రమార్కను జార్ఖండ్ ఎన్నికల సీనియర్ పరిశీలకునిగా, స్టార్ క్యాంపెనర్ గా, ఫలితాల ముందు రోజు అబ్జర్వర్‌గా నియమించింది. అధిష్టానం బాధ్యతలు అప్పగించడమే తరువాయి డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలో ఉన్న వెను వెంటనే జార్ఖండ్‌కు



బయలుదేరారు. మొదటి దశలో Jmm, కాంగ్రెస్, rjd, మిత్రపక్షాల మధ్య సీట్ల సర్దుబాటులో కీలక భూమిక పోషించారు. వివాదాలకు తావు లేకుండా సీట్ల పంపకం, ఉమ్మడి ప్రచార వివాహాన్ని ఖరారు చేశారు.

ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఖరారు బాధ్యతను భుజానికి ఎత్తుకున్నారు. అభ్యర్థుల ఖరారు తర్వాత జార్ఖండ్ పిసిసి సృతస్థాయి సమావేశం, సీనియర్ నేతలు అందరినీ సమావేశపరిచి ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలో వారికి బోధ చేశారు.. ఎఐ సి సి జనరల్ సెక్రటరీ కే సి వేణుగోపాల్, డిప్యూటీ సీఎం భట్టి ఇతర నాయకులు కలిసి మేనిఫెస్టో రూపొందించారు.

ఆ తర్వాత రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో ప్రచార షెడ్యూల్, ప్రచారంలో పాల్గొనవలసిన ఇండియా కూటమి నేతల జాబితా ఖరారు వంటి పనులు విజయవంతంగా పూర్తి చేశారు. ఆ తర్వాత విస్తృత ప్రచారం చేపట్టారు.. భారీ బహిరంగ సభల కన్నా బ్లాక్‌స్థాయి సభలకు ఆయన ప్రాధాన్యత ఇచ్చారు. ఇంటింటికి మేనిఫెస్టో.. ఏడు గ్యారంటీలు , మీడియా ప్రాధాన్యత అంటే అంశాలపై ఎక్కడికి అక్కడ నాయకులకు శిక్షణ ఇచ్చారు. ఓవైపు సభలు నిర్వహిస్తూ మరోవైపు ఇండియా కూటమి నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులను.. అభ్యర్థిని సమన్వయపరిచారు. మూడు దశల్లో సుమారు పది రోజులపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఝార?ండ్ లో పర్యటించారు. రాంచి కేంద్రంగా మకాం వేసి తెరవెనక యంత్రాంగం నడిపిస్తూ.. మరోవైపు విస్తృత ప్రచారం నిర్వహించారు.

### ఫలించిన భట్టి ప్రచార ఎత్తుగడ

జార్ఖండ్ రాష్ట్రంలో అంతరాలు తొలగిపోవాలంటే, అందరికీ సమాన హక్కులు కావాలంటే. రాజ్యాంగ పరిరక్షణ ఏకత మార్గం ఇందుకు ఇండియా కూటమి విజయం సాధించి తీరాల్సిందేనని..

మరోవైపు జార్ఖండ్లోని అపారమైన ఖనిజ సంపదపై బిజెపి కన్ను పడింది దీనిని అదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిటల్ లిస్ట్‌ల చేతిలో పెట్టేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని వివరించారు. ఇది రాష్ట్ర ఖనిజ వనరులు, సంపద ఝార?ండ్ వాసులకు దక్కాలంటే కాంగ్రెస్ కూటమి ని గెలిపించాలంటూ కచ్చితంగా ప్రచారం చేశారు. ఈ రెండు అంశాలు స్థానికులను ఆలోచింపజేశాయి ఫలితంగా ఇండియా కూటమి గెలుపు దిశగా పయనిస్తోంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 24, ఆగస్టు 2023 ‖


కారంపూడి పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 68వ ఏపీ ఎస్ జి ఎఫ్ ఇంటర్ డిస్టిక్ ఖో ఖో పోటీలను పోటీలను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలు ఆరోగ్యాన్ని ఇస్తాయని మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో క్రీడల మీద ప్రత్యేకమైన చర్చ కూడా జరిగిందన్నారు.



# సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించినప్పుడే అభివృద్ధి

- కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరకూ తెలిసేలా ప్రచారం చేయాలి
- కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలులో జిల్లా రాష్టానికి ఆదర్శం కావాలి
- పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్




**అనకాపల్లి,మహానాడు:** కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసి జిల్లా రాష్టానికే ఆదర్శంగా నిలవాలని పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 58 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటి వివరాలు ప్రజలకు తెలిసేలా, వినియోగించుకొనేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ తెలిపారు. అనకాపల్లి జిల్లా డెవలప్మెంట్ కో ఆర్డినేషన్ మరియు మోనిటరింగ్ కమిటీ (దిశా) సమీక్షా సమావేశం పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, శాసనసభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్, మండల పరిషత్ అధ్యక్షులు హాజరై కేంద్ర పభుత్వ పథకాలు అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డుమా, గ్రామీణాభివృద్ధి, హౌసింగు, ఆరోగ్య, స్కిల్ డెవలప్మెంటు, లీడ్ బ్యాంకు, విద్య, జాతీయ రహదారులు తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు.

సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరెట్కున శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పదకాలు వివరాలు తెలియక, ఎలా ధరఖాస్తుచేసుకోవాలో తెలియక ప్రజలు లబ్ది పొందలేక పోతున్నారన్నారు. పథకాలను ప్రచారం చేయడంలో అధికారులు విఫలమయ్యారని, కావున అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో ప్రచారం కల్పించాలని తెలిపారు.

చాలా పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారని, ప్రజలకు అవగాహన ఉండటంలేదని, కావున ప్రతి మండలానికి పథకాలు అమలుకు ఒక అధికారిని నియమించాలని తెలిపారు. మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి పథకాన్ని లబ్దిదారులకు అందించాలని తెలిపారు.

పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 38 శాఖల ద్వారా 58 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పథకాలు పూర్తిగా అమలు చేసి, ఎక్కువ మంది లబ్దిదారులకు అందించి అనకాపల్లి జిల్లాను ఆదర్శజిల్లాగా నిలపాలని అధికారులకు తెలిపారు. పారిశ్రామికంగా అనకాపల్లి జిల్లా ప్రత్యేక స్థానం కలిగిఉందన్నారు.

పథకాలు గూర్చి అధికారులు ముందుగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పథకాలు అమలు, నిధులు మంజూరు గూర్చి ప్రతి పాధనలు అందజేయాలని అధికారులకు తెలిపారు. ప్రతిపాదనలు అందజేస్తే మంజూరుకు చర్యలుతీసుకుంటానని తెలిపారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, ప్రతి పథకాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు.

సమావేశంలో సభ్యులు వివిధ అంశాల గూర్చి చర్చిస్తూ..రోడ్డు సదుపాయం లేని ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలన్నారు.నాన్ షెడ్యూలు ఏరియాలో గల గిరిజనులకు కూడా షెడ్యూలు ఏరియాలో వారికి అందజేసే పథకాలు, ప్రయోజనాలు అందేజేసేలా చర్యలకు ప్రతిపాదనలు చేయాలని తెలిపారు. 20 సంవత్సరాల క్రితం వేసిన సిమెంటు రోడ్లు పాడయినాయని, వాటి స్థానంలో కొత్త రోడ్లు మంజూరుకు ప్రతిపాదనలు చేయాలని కోరారు.

ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలి అందుకుగాను మండలం నుండి ప్రతి గ్రామంలో కావలసిన మౌళిక సదుపాయాలు ప్రతి పాదనలు పార్లమెంటు సభ్యులకు అందించాలి. అన్ని గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలు నిర్మాణం చేపట్టాలి. ప్రతి పాఠశాలకు ప్రహారీ నిర్మించాలి. స్కిల్ డెవలప్మెంటుకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు వివరాలు శాసనసభ్యులకు తెలియజేయాలి. ప్రతి నియోజకవర్గంనుండి 200 మందికి శిక్షణ యివ్వాలి.

పట్టణ, గ్రామీణంలో మంజూరైన గృహాలు, హౌసింగు కాలనీలలో విచారణ చేపట్టాలి. అనర్హులను తొలగించి, అర్హులకు మంజూరు చేయాలి. ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రచారం చేయాలి. ఆరోగ్యకార్డులు ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలి. అనకాపల్లిలో మార్చినాటికి డయాలసిస్ సెంటరు ఏర్పాటుకు చర్యలు. కిడ్నీ వ్యాదిగ్రస్తులు గల గ్రామాలలో అందుకుగల కారణా లను తెలుసుకోవాలి. నీటి పరీక్షలు నిర్వహించాలి. అవసరమైన ప్రతి గ్రామంలో మంచినీటిశుద్ధి పథకం ఏర్పాటుకు పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ హామీ.

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్ర, ఎన్ ఎన్ ఎం పథకాల ద్వారా వ్యాపారాలు చేసుకొనుటకు, యూనిట్ల ఏర్పాటుకు లక్ష మంది లబ్దిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి నియోజకవర్గంలో యూనిట్ల ఏర్పాటుకు లీడ్ బ్యాంగు ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహణ. జిల్లాలో పాడయిన 182 స్కూలు భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలి. స్కూలు భవనాల రిపేర్లకు ప్రతిపాదనలు అందించాలి.

అనకాపల్లి- అగనంపూడి రోడ్లు పనులు వెంటనే పూర్తి చేయాలని పార్లమెంటు సభ్యులు తెలిపారు. ఫ్లై ఓవర్ల నిర్మాణానికి డిపిఆర్ లు సమర్పించాలి. అవసరం ఉన్న ప్రతి దివ్యాంగునికి ఉపరకణాలు అందించాలి. దివ్యాంగుల లబ్దిదారులు ఎంపిక, ఉపకరణాల పంపిణీపై పరిమితిలేదు. దొంగ సర్టిఫికెట్లపై దివ్యాంగుల పెన్షను తీసుకుంటున్న వారిపైన, సర్టిఫికెట్లు మంజూరు చేసిన డాక్టర్లపైన చర్యలు తీసుకోవాలి.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ జె. సుభద్ర, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.రాజు, యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విమానాలు లేటైతే ప్యాసింజర్లకు స్నాక్స్, వాటర్

- 4 గంటల కంటే ఎక్కువ ఆలస్యమైతే భోజనం ఏర్పాటు

**ఢిల్లీ:** ఎయిర్ లైన్ ప్యాసింజర్ల కోసం DGCA కీలక నిర్ణయం తీసుకుంది.. విమానాలు ఆలస్యమైనప్పుడు వారికి ఎయిర్ లైన్ సంస్థలు తాగునీరు, ఆహారం అందించాలని ఆదేశాలు జారీ చేసింది. 2 గంటలు ఆలస్యమైతే వాటర్, 2-4 గంటలు లేట్ అయితే టీ/కాఫీ, స్నాక్స్, 4 గంటల కంటే ఎక్కువ ఆలస్యమైతే భోజనం ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రస్తుతం శీతాకాలం కావడంతో పొగ మంచు కారణంగా కొన్ని ఫ్లైట్స్ డిలే అవుతున్న సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ మోసాలకు మహారాష్ట్ర ప్రజల గుణపాఠం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,మహానాడు:** మహారాష్ట్రలో 5 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీ ప్రజలు నమ్మలేదు అని స్పష్టం అయింది. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించి గుణపాఠం చెప్పారు. తెలంగాణలో మహిళలకు 2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయకుండా మహారాష్ట్ర లో 3,000 ఇస్తామనడం, రైతు భరోసా ఎగ్గొట్టడం, ఆసారా ధోఖ, రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటివి మహారాష్ట్ర లో తీవ్ర ప్రభావం చూపెట్టాయి. తెలంగాణ ప్రజలు మహారాష్ట్రలోని ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తుండడం వలన కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్ర లో ప్రచారం అయ్యాయి అనేది సుస్పష్టం.

బీజేపీ పార్టీ.. హేమంత్ సోరేన్ పై పెట్టిన అక్రమ కేసులు, అరెస్టులు, పార్టీ చీల్చే ప్రయత్నాలను జారండ్ ప్రజలు తిప్పి కొట్టారు. బీజేపీ కక్ష సాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయింది. విజయం సాధించిన హేమంత్ సోరేన్ కు శుభాకాంక్షలు.

# కార్యకర్తను చూసి గర్వ పడుతున్నా

- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ ట్వీట్



**ఢిల్లీ:** ఎన్నికల్లో బీజేపీ కోసం క్షేత్ర స్థాయిలో పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తను చూసి గర్వ పడుతున్నా. మహారాష్ట్ర లోని సోదర, సోదరీమణులకు ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు. మహా రాష్ట్ర అభివృద్ధికి మహాయుతి కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. జారండ్‌లో విజయం సాధించిన జేఎంఎం నేతృత్వంలోని కూటమికి నా అభినందనలు.

## ప్రియాంక గాంధీ విజయం పట్ల
# మంత్రి తుమ్మల హర్షం

**హైదరాబాద్,మహానాడు:** కేరళలో వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వయనాడ్ ప్రజల తీర్పు అమోఘం అన్నారు. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో ఘన విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం



అయిందన్నారు. వయనాడ్‌లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీకి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు తెలంగాణ ప్రజల తరఫున మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ సిడబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి..ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు.




# నువ్వు చక్రవర్తివా?

- వెయ్యి ఏళ్లు బతకటానికి వచ్చావా?
- నువ్వు కూడా కొట్టుకుపోతావ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- చర్లపల్లి జైల్లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కలిసి పరామర్శించిన కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు




**హైదరాబాద్,మహానాడు:** పేద, గిరిజన, బలహీన వర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి జైలు పాలైన మా నరేందర్ రెడ్డి ని చర్లపల్లి జైల్లో పరామర్శించాం. రేవంత్ రెడ్డి కక్ష పూరిత వైఖరి కారణంగా చేయని తప్పుకు జైల్లో నరేందర్ రెడ్డి శిక్ష అనుభవిస్తున్నారు. పట్నం నరేందర్ రెడ్డి ని కలిసినప్పుడు ఆయన తన గురించి కాకుండా, 30 మంది అమాయక రైతులను విడిపించండని చెప్పారు. అందుకు ఆయనకు అభినందనలు.

కొడంగల్‌లో దళిత, గిరిజన, బహుజన భూములు గుంజుకొని అక్కరలేని ఫార్మా విలేజ్ ను రుద్దుతున్నారు. వారికోసం పోరాటం చేయండని చెబుతూ బాధపడుతున్నారు. సంగారెడ్డి జైలు నుంచి చర్లపల్లి జైలు వరకు తప్పు చేయని అమాయకులు జైల్లో ఉన్నారు. కానీ కొడంగల్ నుంచి కొండారెడ్డి పల్లె వరకు అరాచకాలు చేస్తున్న దుర్మార్గులు గద్దెనెక్కి కూర్చున్నారు.

కొడంగల్ లో అర్ధరాత్రి పూట ఇళ్లపై పడి మహిళలు, పిల్లలపై అరాచాకలు చేస్తూ పేద రైతుల భూములు గుంజుకుంటున్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డి పల్లిలో మాజీ సర్పంచ్ 85 ఏళ్ల సాయిరెడ్డి అనే వ్యక్తిపై పగబట్టారు. రేవంత్ రెడ్డి కోసం ఆయన మొన్నటి ఎన్నికల్లో పనిచేశారు.

కానీ ఆయన ఇంటికి అడ్డంగా గోడకట్టి తోవ లేకుండా చేశారు. ఆ క్షోభ, అవమానంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. నియంతలు, దుర్మార్గుల పాలనలోనే ఇలాంటి సంఘటనలు చూస్తుంటాం. గతంలో మేము అధికారంలో ఉన్నాం. ఎప్పుడైనా ఇలాంటి ఘటనల గురించి విన్నామా? సొంత ఊరు, సొంత నియోజకవర్గమైతే నీ సామ్రాజ్యమా, నువ్వు చక్రవర్తివా? వెయ్యి ఏళ్లు బతకటానికి వచ్చావా?

సొంత ఊరు, సొంత నియోజకవర్గమైతే నేను ఆడింది ఆట, పాడింది పాట అంటే కుదరదు. నువ్వు నియంత కాదు. నువ్వు చక్రవర్తి కాదు. నీలాంటి వాళ్లు చాలా మంది కొట్టుకుపోయారు. నువ్వు కూడా కొట్టుకుపోతావ్. శిశుపాలుడి తప్పులను ఆనాడు లెక్కించినట్లు కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు, రేవంత్ రెడ్డి పాపాలను ప్రజలు ఇప్పుడు లెక్కిస్తున్నారు.

భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరుతో దౌర్జన్యాలు, పేద, గిరిజన రైతుల కుటుంబాల మీద అర్ధరాత్రి బందిపోట్ల మాదిరిగా పోలీసులు దాడి చేస్తున్నారు. అధికారం ఉంది కదా అని విచ్చల విడిగా దౌర్జన్యం చేస్తూ సాయిరెడ్డి, గురువా రెడ్డి లాంటి వాళ్లు ఆత్మహత్యలు చేసుకునే విధంగా చేశారు.

సొంత గ్రామంలో చేస్తున్న అరాచకాల పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉంది. నీ కన్నా పెద్ద పెద్ద నియంతలు కూడా కొట్టుకు పోయారు. మా నేత నరేందర్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నాడు. పేదలు, గిరిజన రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరాడు. మహబూబాబాద్‌లో మేము చేపట్టనున్న ధర్నా బాగా చేయాలంటూ మాకు ఉత్సాహానిచ్చారు.

నరేందర్ రెడ్డికి చేయని తప్పునకు జైల్లో ఉన్న 30 మంది అమాయక రైతుల కుటుంబాలకు ఒకటే చెబుతున్నాం. మీరు భయపడాల్సిన అవసరం లేదు.

మీ వెనుక కేసీఆర్ ఉన్నాడు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డి మిమ్మల్ని నాలుగు రోజులు జైల్లో పెట్టవచ్చు. కానీ ఆయనకు మళ్లీ రాజకీయ జీవితం లేకుండా చేసే బాధ్యత మీ మీద ఉంది.

# జార్ఖండ్‌లో గెలుపు ఇండియా కూటమి సమిష్టి విజయం

- బిజెపి తలకిందులుగా తపస్సు చేసిన ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు
- జార్ఖండ్ ప్రజలు మమ్ములను విశ్వసించారు.. పట్టం కట్టారు
- రాంచీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,మహానాడు:** జార్ఖండ్ రాష్ట్రంలో తాజా ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు... మా అందరి సమిష్టి విజయం. ఇక్కడ బిజెపి తలకిందులుగా తపస్సు చేసినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. వారి కొనుగోలు జిమ్మిక్కులు ఇక్కడ సాగవు. మా ఎమ్మెల్యేలు పార్టీ పట్ల, భావజాలం పట్ల కమిట్మెంట్తో ఉన్నవారు.

జార్ఖండ్ మైన్స్, మినరల్స్ ఈ రాష్ట్ర ప్రజలకే చెందాలి అట్లా కాకుండా ఆదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిట లిస్టులకు ఏ మాత్రం అవకాశం ఇవ్వొద్దని మేము ప్రజలకు విజ్ఞప్తి చేశాం.

మా నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు ఇక్కడికి వచ్చినప్పుడు ఒకటే మాట చెప్పారు. సంవిధాన్ సమ్మేళన్ భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ దాని ద్వారా వచ్చిన హక్కులను కాపాడు తామని భరోసా ఇచ్చారు. జనాభా నిష్పత్తి ప్రకారం సంపద, ఆస్తులు సమానంగా పంచబడాలని మన భారత రాజ్యాంగం చెబుతుంది.. అని మా పార్టీ నాయకత్వం వివరంగా ప్రజలకు చెప్పింది. జార్ఖండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్ కూటమి గత ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులు... మరోసారి ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఏం చేస్తామో బడ్జెట్ అంకెలు, సంఖ్యలతో వివరంగా చెప్పాము మా కూటమి నేతల మాటలను ప్రజలు విశ్వసించారు. బిజెపి పట్ల మాకు భ్రమలు లేవు అని ఈ ప్రాంత ప్రజలు నమ్మి ఇండియా కూటమికి భారీ మెజారిటీని ఇచ్చారు

రాహుల్ గాంధీ, సోరేన్ వంటి యువ నాయకులు, ఖర్గేలాంటి అనుభవం కలిగిన వ్యక్తుల సారథ్యంలోని ప్రభుత్వంలో ఈ రాష్ట్ర ప్రజలు ఉంటే మంచిది. వీరిని కాకుండా క్రోని క్యాపిటల్స్, బహుళ జాతి సంస్థలకు ఈ రాష్ట్ర సంపాదన కట్ట బె ట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని వివరించాము. ఈ విషయాలను జార్ఖండ్ ప్రజలు విశ్వసించారు. ఇండియా కూటమి గెలిస్తే బంగ్లాదేశ్ నుంచి వలసలు వెల్లువెత్తుతాయి, చొరబాటుదారులు పెరుగుతారని బిజెపి తప్పుడు ప్రచారం చేసింది. చొరబాటు దారులను నియంత్రించాల్సింది సరిహద్దుల్లోని బిఎస్ఎఫ్, ఆ సంస్థ కేంద్ర ప్రభుత్వం లోని బిజెపి చేతిలో ఉంది.. వారి వైఫల్యం మూలంగానే చొరబాటు దారులు పెరుగుతున్నారు. వారి వైఫల్యాన్ని ఇతరుల వైపు నెట్టే ప్రయత్నం చేస్తున్నారని మేము జార్ఖండ్ ప్రజలకు వివరించాం. ఇక్కడి ప్రజలు బాగా అర్థం చేసుకున్నారు వాళ్ళ మాటలు నమ్మలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేయడమే కాదు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెడతాం.

# 'మహా'లో 'పువ్వు' నవ్వింది!



**మొదటి పేజీ తరువాయి..**

ఎన్సీపీ (అజిత్) 41 స్థానాల్లో విజయం సాధించాయి. ఇక కాంగ్రెస్ పార్టీ 16, ఎన్సీపీ (పవార్) 10, సమాజ్‌వాదీపార్టీ 2, జన్ సురాజ్య శక్తి 2, రాష్ట్రీయ యువత స్వాభి మాన్, రాష్ట్రీయ్ సమాజ్ పక్ష, మజ్లిస్, సీపీఎం, పీడబ్ల్యుపీఐ, ఆర్‌వీఏ ఒకస్థానం చొప్పున, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు సాధించారు. కాగా 81 స్థానాలున్న జార్ఖండ్‌లో.. 34 చోట్ల జేఎంఎం విజయకేతనం ఎగురవేయగా, బీజేపీ 21 స్థానాలకే పరిమితమయింది.

కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ (ఎంఎల్) 2, ఏజేఎస్‌యుపి, లోక్ జనశక్తి (పాశ్వాన్), జేఎల్‌కేఎం, జేడీయు ఒక్కో స్థానంలో గెలుపొందాయి.

ఇదిలాఉండగా.. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లోనూ బీజేపీ కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఇక జార్ఖండ్‌లో అన్నీ తానై వ్యవహరించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యూహంతో అక్కడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇలా ఇద్దరు ఉప ముఖ్యమంత్రులకు ఇదొక అరుదైన రికార్డుగా ఈ ఎన్నికలు నిలిచిపోవడం విశేషం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 24, ఆగస్టు 2023

# ఘోర రోడ్డు ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం



**తాడేపల్లి,మహానాడు:**
అనంతపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై వైయస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం తలగాసిపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మత్యువాత పడ్డారు, వీరంతా కూలీ పనులకు వెళ్ళొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రమాదంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వారికి అవసరమైన సాయం అందజేయాలన్నారు.

## 15 సంవత్సరాలు దాటిన
# స్కూల్ బస్సులు సీజ్

- స్కూల్ బస్సులపై నిరంతర తనిఖీలు నిర్వహించాలి
- రవాణా శాఖలో ఆదాయాన్ని పెంచడానికి పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించాలి
- ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా ఆదాయ మార్గాలు అన్వేషించాలి
- రవాణా శాఖలో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు పూర్తి చేయాలి
- ఈవి పాలసీపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణల పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**మహానాడు:**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది సమీపిస్తుండటంతో ఆదాయాన్ని పెంచుకోవడానికి నిర్దేశించిన లక్ష్యాన్ని ఎంత వరకు చేరుకున్నామని స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

పలువురు అధికారుల పనితీరు మెరుగు పర్చుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా ఆదాయ అన్వేషణ చేయాలని సూచించారు. వచ్చే కొద్ది రోజుల్లో రెవెన్యూ పెంచుకున్న నివేదిక కనిపించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 62 రవాణా శాఖ కార్యాలయాల్లో ఉద్యోగుల పనితీరు ,కార్యాలయాలకు అవసరమైన కొత్త భవనాలు ,మౌళిక సదుపాయాలు ,డ్రింకింగ్ వాటర్ ,టాయిలెట్స్, సాంకేతిక పరిజ్ఞానం ,సీసీ కెమెరాల వినియోగం తదితర అవసరాలు పై 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు సేఫ్టీ పై స్కూల్ లు కాలేజీలలో రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి స్కూల్ లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేయాలని ,కొత్తగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో కూడా ఇది తప్పనిసరి ఉండేలా విద్యాశాఖతో మాట్లాడాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం యునిసెఫ్ సహకారం తీసుకోవాలని ఇటీవల ఒక స్వచ్ఛంద సంస్థ లైసెన్స్ పొందే ముందు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తామన్న వారికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

రవాణా శాఖ లో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ప్రమోషన్లు పూర్తి చేయాలని అందుకు సంబంధించి నివేదిక తయారు చేయాలని సూచించారు. కింది స్థాయి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నుండి జేటీసీ వరకు ప్రమోషన్లు పూర్తి చేయాలన్నారు. ప్రమోషన్లు పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్కూల్ బస్సులపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. 15 సంవత్సరాలు దాటిన స్కూల్ బస్సులను సీజ్ చేయాలని ఆదేశించారు.

స్కూల్ బస్సుల తనిఖీల్లో భాగంగా ఫిట్నెస్ ,ఇన్స్యూరెన్స్ ,ఆర్సి అన్నిటినీ చెక్ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 వేల స్కూల్ బస్సులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. స్కూల్ బస్సుల తనిఖీల్లో భాగంగా స్కూల్ టైమింగ్స్ లో విద్యార్థులు బస్సుల్లో ఉన్నప్పుడు కానీ తనిఖీలు చేయరాదని అధికారులకు సూచించారు. అదే విధంగా 15 సంవత్సరాలు దాటిన ప్రైవేట్ వాహనాలు గ్రీన్ టాక్స్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు.

ఈవి పాలసీపై మంచి నిర్ణయం తీసుకున్నందుకు ఈవి కంపెనీలు మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని అభినందించారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా కాలుష్యాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈవి పాలసీ పై విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని దీనిపై ప్రతి ఎలక్ట్రిక్ వాహనాల షో రూం ల వద్ద ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. Csr ఫండ్స్‌తో స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేయాలని ఈ వి కంపెనీల ప్రతినిధులు కోరారు..

ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ ,టెస్టింగ్ ట్రాకింగ్ ,డ్రైవింగ్ టెస్టింగ్ ,వెహికిల్ ట్రాకింగ్ పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాహన సారథి అమలు ఆలస్యం చేయవద్దని సూచించారు. కొత్తగా వచ్చిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లను ఎన్ఫోర్స్మెంట్ లో ఉపయోగించాలని వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. రవాణా శాఖ కి ప్రత్యేక లోగో రాబోతుందని ప్రజా విజయోత్సవాల్లో దానిని పరిచయం చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులకు ప్రత్యేక వాహనాలు రాబోతున్నాయని, దాంతో పాటు డేటా ఎంట్రీ కోసం టాబ్ లు ఇస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న డ్రైవింగ్ స్కూల్ లు ఎన్ని వాటి పనితీరు తదితర వాటిపై ఎన్ఫోర్స్మెంట్ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

సమీక్షా సమావేశంలో రవాణా శాఖ ప్రత్యేక శాఖ కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జేటిసి రమేష్ ,మమత ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కరవు రహిత ధర్మవరాన్ని చూడటమే మా ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి నీటి బొట్టును వృథా కానివ్వకుండా రైతులకు అందిస్తున్నాం
- గతంలో బోటు షికార్ల కోసం ఆయకట్టు రైతులకు అన్యాయం చేశారు
- ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- ధర్మవరం చెరువు ఆయకట్టుకు నీరు విడుదల
- రావులచెరువు వద్ద గంగపూజ నిర్వహించిన పరిటాల శ్రీరామ్, సత్యకుమార్, మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం,మహానాడు:**
కరవు రహిత ధర్మవరాన్ని చూడటమే మా ప్రభుత్వ లక్ష్యమని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శనివారం హంద్రీనీవా నీటి ద్వారా నిండిన రావులచెరువు వద్ద గంగపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, జనసేన నేత మధుసూదన్ రెడ్డి, ఇతర కూటమి పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు. రావులచెరువు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సత్య కుమార్ తో పాటు పరిటాల శ్రీరామ్, మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం ధర్మవరం చెరువు ఆయకట్టుకు నీరు కూడా విడుదల చేశారు. ఈ నీరు చిన్నూరు, చిన్నూరు బత్తలపల్లి,ధర్మపురి పంచాయతీ, తుమ్మల, తిప్పేపల్లి గ్రామ పరిధిలోని వందల ఎకరాలుకి అందనుంది. దీంతో రైతుల్లో హర్షాతిరేఖాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ హంద్రీనీవా ద్వారా ధర్మవరం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో బోటు షికారుల కోసం, తమ విలాసాల కోసం ధర్మవరం చెరువు పూర్తిస్థాయిలో



నిండినప్పటికీ ఆయకట్టుకు నీరు విడుదల చేయలేదని శ్రీరామ్ విమర్శలు చేశారు.

ఆ రోజే తాము స్పష్టంగా చెప్పామని అధికారంలోకి రాగానే.. ఆయకట్టుకు నీరు విడుదల చేసి చూపిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఇప్పుడు ధర్మవరం నియోజకవర్గానికి వచ్చిన ప్రతి నీటి బొట్టు శ్రీను సద్వినియోగం చేసుకొని రైతుల పొలాలు తడిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రావులచెరువుకు హంద్రీనీవా నీరు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఇక్కడి నుంచి పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు కూడా నీరందించాలని చూశామని.. కానీ అనివార్య కారణాల



వల్ల ఇది సాధ్యం కాలేదన్నారు.

అయితే కచ్చితంగా రానున్న రోజుల్లో ధర్మవరంలోని ప్రతి చెరువును నింపడమే కాకుండా.. ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం ఎంత ఖర్చు చేయడానికైనా, ఏ నిర్ణయం తీసుకోవడానికైనా సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యానించారు

## కర్నూలు బీసీ హాస్టళ్లు రెసిడెన్షియల్
# అభివృద్ధికి రూ.కోటి కేటాయింపు

- ఎంపీ బత్తిపాటి నాగరాజును అభినందించిన మంత్రి సవిత
- కర్నూలులో వీవర్ శాల ఏర్పాటుకు కోటి ప్రకటించిన ఎంపీ నాగరాజు

**కర్నూలు,మహానాడు:**
కర్నూలు జిల్లాలో బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు చేసిన ఎంపీ బత్తిపాటి నాగరాజుకు రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత ధన్యవాదాలు తెలిపారు. కర్నూలులో జరిగిన బీసీ శంఖారావం వనభోజన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి సవిత మ్మ శనివారం నగరంలోని ఎంపీ క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు ను బీసీ పాఠశాల, హాస్టల్లో అభివృద్ధికై మంత్రి సవితమ్మ గారు ఎంపీ నిధులు కేటాయించాలని అడుగగా వెంటనే ఎంపీ



నిధులనుండి, కర్నూలు జిల్లాలో బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నుంచి కోటి రూపాయలు అందజేస్తానని తెలియజేసిన ఎంపీ నాగరాజు గారు ఈ నిధులతో బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, జిల్లాలో బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేసినందుకు ఎంపీ బత్తిపాటి నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చడానికి వీవర్ శాల ఏర్పాటు నిమిత్తం ఎంపీ నాగరాజు కోటి రూపాయలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇపుడు కర్నూలు జిల్లాలో బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల అభివృద్ధికి మరో కోటి రూపాయలు ఇవ్వడం అభినందించదగ్గ విషయమన్నారు.

గడిచిన 5 ఏళ్లలో బీసీ హాస్టళ్లను, రెసిడెన్షియల్ స్కూళ్లను అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. చివరికి డైట్ బిల్లులు, కాస్మోటిక్స్ ఛార్జీలు కూడా ఇవ్వలేదన్నారు. బీసీ బిడ్డలను జగన్ రెడ్డి రోడ్డున పడేశారన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా, డైట్ బిల్లులు, కాస్మోటిక్స్ ఛార్జీల బకాయిలు మొత్తం చెల్లించారన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డైట్ బిల్లులు, కాస్మోటిక్స్ ఛార్జీలకు నిధులు కేటాయించారన్నారు.

కర్నూలు జిల్లాలో బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయించిన ఎంపీ బత్తిపాటి నాగరాజుకు మరోసారి మంత్రి సవిత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గులదస్తగిరి బీసీ సంక్షేమ శాఖ తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు రూపుమాపే ఆయుధం చదువు

- బాలికల వసతి గృహం ప్రారంభోత్సవంలో జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్

**వినుకొండ,మహానాడు:**
శనివారం మధ్యాహ్నం వినుకొండ బాలికల వసతి గృహాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిలు ప్రారంభించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ రవికుమార్ మాట్లాడుతూ... విద్యార్థులందరూ డాక్టర్ బీ ఆర్. అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఎన్నో అవమానాలను ఎదుర్కొని చివరకు గొప్ప స్థాయికి ఎదిగారని కీర్తించారు.

నిరుపేద కుటుంబంలో పుట్టిన వ్యక్తులను కేవలం



చదువు మాత్రమే ఉన్నత స్థాయిలో నిలుపుతుందని పేర్కొన్నారు. కొండేపిలోని ఓ గ్రామంలో పేద కుటుంబంలో పుట్టిన మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కూడా చదువు మీద ఆసక్తితో అంతకంతకు ఎదిగి నేడు మంత్రి



హెూదాలో ఉన్నట్లు గుర్తు చేశారు.

సమాజంలోని అసమా నతలను తొలగించాలంటే చదివే గొప్ప ఆయుధమని విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు.





# అనంతగిరి భగవంతుని ప్రసాదం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- వికారాబాద్ రూరల్ మండలం అనంతగిరి అటవీ ప్రాంతంలో అనంతగిరి అర్బన్ ఫారెస్ట్ పార్క్‌కు శంకుస్థాపన, భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన స్పీకర్ ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా,మహానాడు:**
అనంతగిరి అటవీప్రాంతాన్ని అన్ని విధాలుగా పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ అనంతగిరి భగవంతుని ప్రసాదం. అందమైన ప్రదేశం. అనంతగిరిని రూ. 300 కోట్ల రూపాయలతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి రెండు విదేశీ కంపెనీలు ఇచ్చిన ప్రెజెంటేషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను చూశాం, త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం.

అనంతగిరి పర్యావరణానికి హాని కలగకుండా అన్ని వసతులతో ఈకో టూరిజంగా అభివృద్ధి చేస్తాం. అనంతగిరిలో అన్ని వసతులతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి కలుగుతుంది.

గత ప్రభుత్వం అనంతగిరి గుట్టపై మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలనుకున్నది. కానీ ఇక్కడ పర్యావరణానికి ఇబ్బందులు కలుగుతాయనే ఉద్యేశంతో మెడికల్ కాలేజీని వికారాబాద్ పట్టణం సమీపంలో మెటల్ గండి లో నిర్మిస్తున్నాం.

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారు. కానీ గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేసిన అప్పులు ఇప్పుడు అభివృద్ధికి అడ్డంపడుతున్నాయి. రైతు రుణమాఫీపై ప్రతి పక్షాలు లొల్లి చేస్తున్నాయి. అర్హులైన రైతులకు అందరికీ రుణమాఫీ అందుతుంది, రైతులకు నా విజ్ఞప్తి. ప్రతిపక్షాల మాయలో పడొద్దు.

2004 దేశంలో UPA ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డెబ్బై వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీ కోసం బడ్జెట్‌లో 31,000 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇప్పటికే 18,000 కోట్లను రైతు రుణమాఫీ అమలుకు ఖర్చు చేసింది. ఇంకా ఎంత అవసరమైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నది. జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (చార్మి నార్ సర్కిల్) ప్రియాంక వర్గీస్, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్,అటవీశాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు .

# ప్రమాద ఘటన చాలా బాధాకరం

- ప్రమాదంలో చనిపోయిన ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి
- క్షతగాత్రులకు ప్రభుత్వం తరఫున మెరుగైన చికిత్స అందిస్తున్నాం
- భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం
- వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

**అనంతపురం,మహానాడు:**
గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటన చాలా బాధాకరమని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత



మరియు జౌలి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు.

శనివారం రాత్రి అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రిలో గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితుల కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు.



అనంతరం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని మార్చురీలో మృతదేహాలను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు లారీని ఓవర్టేక్ చేస్తూ ఆటోని డీ కొట్టడంతో ప్రమాదం జరిగి ఏడు మంది చనిపోవడం దిగ్భ్రాంతికరం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాదంలో చనిపోయిన ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అప్రమత్తమై బాధితులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని, ప్రభుత్వం తరఫున ఆసుపత్రిలో ఐదు మందికి చికిత్స అందిస్తున్నామన్నారు.

ఇలాంటి ప్రమాదాలు జరగకూడదని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఆదేశాలిచ్చామన్నారు. ప్రమాదంలో ఒకే కుటుంబంలో నలుగురు చనిపోయారన్నారు. క్షతగాత్రులకు ప్రభుత్వం తరఫున మెరుగైన చికిత్స అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. ఆత్మారాం, సిఐ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద ఘటనలో మరొకరు మృతి

మృతి చెందిన వారి సంఖ్య 8

**అనంతపురం,మహానాడు:** గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మరొకరు మృతి చెందారు. శనివారం రాత్రి నగరంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పుట్లూరు మండలం ఎల్లుట్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఈశ్వరయ్య S/O గంగన్న (55) అనే వ్యవసాయ కూలీ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగాగాయపడిన ఈశ్వరయ్యకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రయత్నాలు చేసి మెరుగైన వైద్యసేవలు అందించడం జరగగా, దురదృష్టవశాత్తు అతను కూడా మృతి చెందడం జరిగింది. దీంతో ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 8కి చేరుకుంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 24, ఆగస్టు 2023 ||



గుంటూరు కార్యాలయంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నాలక్ష్మీ నారాయణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మొహనకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొహనకృష్ణకి కన్నా లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ చైతన్య కాలేజీలో ఆగని ఆత్మహత్యలు!

హైదరాబాద్, మహానాడు: శ్రీ చైతన్య కాలేజీలో ఆత్మహత్యలు ఆగడం లేదు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులు కార్పొరేట్ కళాశాలలో జాయిన్ చేసి, లక్షల్లో ఫీజులు చెల్లించి చివరకు కన్నీటి పర్యంతమవుతున్నారు. విజయవాడకు చెందిన కౌశిక్ రాఘవ(17) మియాపూర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలోనే ఆ కుర్రాడు హాస్టల్ గదిలో శుక్రవారం అర్ధరాత్రి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి ఆత్మహత్యను కళాశాల యాజమాన్యం గోప్యంగా ఉంచినట్టు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు కాలేజీ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు.



శృంగేరి శారద పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారు గుంటూరు విచ్చేసిన సందర్భంగా వారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యురాలు గళ్ళా మాధవి, సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణ, ప్రత్తిపాడు శాసన సభ్యుడు బూర్ల రామాంజినేయులు.



తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పార్లమెంట్ నేత, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలుని గుంటూరులో వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ. సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి, తదితర అంశాలపై ఎంపీతో చర్చించారు.

## విజయవాడలోని ప్రధాన సమస్యలు పరిష్కరిస్తాం

**- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

విజయవాడ, మహానాడు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అభివృద్ధిపై దృష్టి సారించారు. విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రోడ్ల రిపేర్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం... ఈ విషయంపై తరుచూ విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో సమావేశం అవుతున్నాం. రాబోయే ఏడాదిన్నర కాలంలో విజయవాడ లోని ప్రధాన సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ఒక ప్రణాళికతో ముందుకు



సాగుతున్నట్టు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ లోని భారతీ నగర్ లో పలు రోడ్ల నిర్మాణానికి, పార్క్ అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, 4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో పలు రోడ్లు అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. భారతీ నగర్ లోని రోడ్ నెంబర్ 10, 10 ఎ, రోడ్ నెంబర్ 11, 11ఎ, రోడ్ నెంబర్ 5ఎ, సిసి రోడ్ల నిర్మాణం, కడియాల శివరామకృష్ణయ్య పార్క్ లో వాకింగ్ ట్రాక్ తో పాటు ఇతర సదుపాయాల ఏర్పాటు కోసం దాదాపు 83 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే నిర్మాణ పనులకి శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సర్కిల్ -3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, సర్కిల్ -3 డి.ఈ. రామారావు, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.హాజరైన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కెఎస్. శ్రీనివాసరాజు.



కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తండ్రి సంస్మరణసభ దృశ్యం



# రేవంత్ నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలు

- నిమ్స్‌లో చికిత్స పొందుతున్న గురుకుల విద్యార్థిని శైలజ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్,మహానాడు:

కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ ఆరోగ్య పరిస్థితి విషమించిదని తెలుసుకొని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ , హుటాహుటిన నిమ్స్ ఆసుపత్రికి చేరుకుని శైలజ ఆరోగ్యం పరిస్థితి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మీడియాతో మాట్లాడారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో జ్యోతి మహాలక్ష్మి చికిత్స పొంది కోలుకొని డిశ్చార్జ్ అయ్యారని, కానీ శైలజ అనే అమ్మాయి అడ్మిట్ అయినప్పటి నుంచి సీరియస్ కండిషన్‌లో ఉంది. కిడ్నీ సమస్యతో డయాలసిస్‌పై ఉంది. ఇదివరకే పలు సార్లు హరీష్ రావు, మేము నిమ్స్ ఆసుపత్రికి వచ్చి



చూసి డాక్టర్ తో సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ అమ్మాయిని అన్ని రకాల చికిత్సను అందించాని కోరడం జరిగింది. కానీ శైలజ పరిస్థితి చాలా సీరియస్‌గా ఉందని, కిడ్నీలు పూర్తిగా పని చేయడం లేదని కండిషన్ సీరియస్‌గా ఉందని, బాలిక శరీరం చికిత్సకు సహకరించడం లేదు .కృత్రిమ శ్వాస అందిస్తు న్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ అసమర్థత అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలు .పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా పట్టించుకోడని, ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలైన పట్టించుకోడని, టీచర్లు కావాలంటూ విద్యార్థులు రోడ్డెక్కినా పట్టించుకోడని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాట్లాడితే కేసీఆర్ మూలాలను తుడిచేస్తా అంటున్నాడు. అందుకే ఈ గురుకులాలను పట్టించుకోక పోవడం తో ఈ విద్యార్థుల పరిస్థితి ఇలా మారింది.

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలం అయిందని గుర్తు చేశారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారు. ఇంతకంటే దురదృష్టం లేదు. ఇది పూర్తిగా ప్రభుత్వం నిర్లక్ష్యంతో జరిగింది. ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధించిన అధికారులు శైలజ కు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

# మహారాష్ట్ర ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ‘పవన్’

- మోదీ అన్నట్టుగానే మరాఠీ గడ్డపై ‘సూపర్’ తుఫాన్ ప్రభంజనం
- పవన్ కల్యాణ్ ప్రచారం చేసిన అన్నిచోట్లా ‘ఎన్డీఏ’ గెలుపు
- మిగతా నియోజకవర్గాల్లోనూ కనిపించిన ‘పవన్’ సనతాన ధర్మ ప్రచార ప్రభావం
- జాతీయస్థాయి నేతగా పవన్ కల్యాణ్‌పై నేషనల్ మీడియా చర్చలు

అమరావతి, మహానాడు:

మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సత్తా చాటారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) తరుపున అయిదు నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేశారు. పవన్ ప్రచారం చేసిన ప్రతి నియోజకవర్గంలోనూ బీజేపీ విజయం సాధించింది. దీంతో పాటు రాష్ట్రంలోని మిగతా నియోజక వర్గాల్లో నూ పవన్ భుజానికెత్తుకున్న సనాతన ధర్మ ప్రచారం ప్రభావం కనిపించింది. దీన్నిబట్టి ఆయన కేవలం తెలుగు ప్రజలకే పరిమితం కాదని తేలిపోయింది. పవన్ కల్యాణ్ సనాతన వాదిగా యావత్భారతం ఆయన్ను గుండెల్లో పెట్టుకుందని చెప్పాలి.

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల ప్రభావాన్ని బట్టి నార్త్‌లోనూ పవన్ హవా నడుస్తోందని.. శనివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా జాతీయ మీడియా ఛానెళ్లల్లో చర్చించడం గమనార్హం. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం వేళ బీజేపీ ఏ ఒక్క అవకాశం వదులుకోలేదు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో ప్రచారం చేయించింది. ఆయన ప్రచారం చేసిన పూణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెగ్లూర్, లాతూర్ లలో బీజేపీ మహాయుతి అభ్యర్థులు విజయం సాధించా రు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించడం వెనుక పవన్ కల్యాణ్ ప్రభావం ఉన్నట్టు జాతీయ మీడియాలో శనివారం రోజంతా కథనాలు, చర్చలు, విశ్లేషణలు జరిగాయి. పవన్ కల్యాణ్ ప్రచారం చేయడం ద్వారా 70 శాతం కాంగ్రెస్ బలమైన స్థానాలను ఎన్డీఏ ఖాతాలో పడేట్లు చేసారని విశ్లేషకులు చెప్పుకొచ్చారు.



### ఇండియా కూటమిని మట్టికరిపించిన ‘పవన్’

మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకే దశ ఎన్నికల పోలింగ్ జరుగగా అధికార మహాయుతి కూటమి - బీజేపీ, శివసేన, ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) మధ్యాహ్నానికే మ్యాజిక్ ఫిగర్ దాటి 215 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)- కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ(శరద్ పవార్ వర్గం) కేవలం 58 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచి.. సాయంత్రానికి తుది ఫలితాల వెల్లడిలో ఎన్డీఏ కూటమి 224 స్థానాలతో అధికార పగ్గాలు చేజిక్కించుకుంది. కాగా, 2019 ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు 105 విజయం సాధించగా ఇప్పుడు 2024లో ఆ సంఖ్య 224కి చేరింది. ఇది ఖచ్చితంగా పవన్ కల్యాణ్ ప్రభావం అని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

### సనాతనవాదిగా ‘పవన్’ అందరివాడని నిరూపించారు

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ-తెలుగుదేశం-జనసేన కూటమి విజయం తరువాత ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక్కసారిగా సనాతన ధర్మాన్ని భుజానికెత్తుకున్నారు. తిరుపతి లడ్డూ వ్యవహారంతో సనాతన బాధ్యతలు తీసుకున్న పవన్ కల్యాణ్ ఇప్పుడూ అదే మార్గంలో ఉన్నారు. సనాతనవాదిగా పవన్ కల్యాణ్ తన మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కూడా అవే అంశాలు వల్లెవేశారు. హిందూత్వం, ధర్మ పరిరక్షణతో పాటు జాతి మొత్తం గర్వించదగ్గ అంశాలనూ ఆయన ప్రచారం చేశారు.

### ‘పవన్’ ప్రచారంలో సంచలన వ్యాఖ్యల ప్రభావం

పవన్ కల్యాణ్ ఎప్పుడు ఏం మాట్లాడాలనేది ఎవరూ సూచన చేయకుండానే.. ఆయన దేశంలోని పలు కీలక అంశాల్ని తన ఎన్నికల ప్రచారంలో వాడారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, సనాతన ధర్మం, అయోధ్య రామాలయం వంటి అంశాల్ని బీజేపీ నేతలు ప్రస్తావించకున్నా.. వాళ్ళకు మించి పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. పవన్ కల్యాణ్ తన ప్రచారంలో ప్రధానంగా మహారాష్ట్ర గడ్డ ఛత్రపతి శివాజీ నేలగా అభివర్ణించారు. మరాఠా ప్రజల భవిష్యత్ కావాలంటే బీజేపీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. తనకు బాలా సాహెబ్ థాక్రే పైన ఉన్న అభిమానం చాటుకున్నారు. శివసేన, జనసేన మధ్య సారూప్యత వివరించారు. తెలంగాణ, హైదరాబాద్‌లోని రాజకీయ పరిస్థితులపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

పోలీసులు 15 నిమిషాలు కళ్లు మూసుకుంటే హిందువులకు తామేంటో చూపిస్తామని హైదరాబాద్‌లో కొందరు నేతలు అంటున్నారని ఎంఐఎం నేతలను ఉద్దేశించి పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అలాంటి ప్రభుత్వాలు వద్దని తెలిపారు. ఈ ఎన్నికల్లో విడిపోయి బలహీనపడదామా.. కలిసి బలంగా నిలబడదామా అని ప్రశ్నించారు. విడిపోయి హిందువుల అస్తిత్వాన్ని ప్రమాదంలోకి నెట్టేద్దామా.. కలిసి బంగారు భవిష్యత్తు నిర్మించుకుందామా అంటూ పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఎన్నికల వాతావరణంలో సర్వత్రా చర్చకు తెరలేపాయి.

### మోదీ అన్నట్టుగా సూపర్ ఆంధీ ‘పవన్’..

ప్రధానమంత్రి మోదీ అన్నట్టుగానే ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సూపర్ తుపాను ప్రభంజనం మహారాష్ట్రలోనూ పనిచేసింది. ఈక్రమంలో పవన్ కల్యాణ్, మోదీ ఒకే ఎజెండాతో ముందుకెళ్లాల్సిన పరిస్థితుల్లో ఎన్డీఏ కూటమికి బ్రాండ్ అంబాసిడర్ లభించినట్టేనని.. ఏపీ, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోనూ పవన్ కల్యాణ్‌ను కీలక స్థానంలో నిలబెడతారని జాతీ స్థాయిలో విశ్లేషకులు చర్చిస్తున్నారు.







## కూటమి పాలనలోనూ.. వైసీపీ నేతలకు తొత్తులుగా ఉన్న రెవెన్యూ, పోలీసు అధికారులు!

- ఇంటి తగాదాలో తలదూర్చి రూ. 25 లక్షలు గోల్డ్ తీసుకున్న పాస్టర్ దంపతులు
- విధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారులు
- వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల

మంగళగిరి, మహానాడు:

తాము కొనుగోలు చేసిన భూమిని అన్యాయంగా ఆక్రమించుకునేందుకు యత్నించడమే కాకుండా తమపై మారణాయుధాలతో దాడికి వస్తే.. నిందితులపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. దాంతో తన అన్నను దారుణంగా చంపారని కడప జిల్లా పెండ్లి మర్రి మండలం యదవాపురం గ్రామానికి చెందిన ఆదిమూలం వెంకటేష్ ఆరోపించారు. తన అన్న మృతికి కారకులైన దుర్మార్గులను కఠినంగా శిక్షించి తమ ప్రాణాలకు రక్షణ కల్పించి తమ భూ సమస్యను పరిష్కరించాలని ఆయన గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇక్కడి కేంద్ర కార్యాలయంలో అర్జీని స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబులు అధికారులతో విచారించి తగిన న్యాయం జరిగేలా చూస్తామని బాధితుడికి హామీ ఇచ్చారు.

- రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు ఇప్పటికీ వైసీపీ నేతలకు తొత్తులుగానే పని చేస్తున్నారని.. తమ భూమిని ఆక్రమించు కోవడమే కాకుండా తమను ఇబ్బంది పెడుతూ.. దాడులకు తెగబడిన వైసీపీ నేతల అక్రమాలకు సహకరిస్తున్నారిని.. వీరిపై విచారణ చేపట్టి తమకు న్యాయం జరిగేలా తమ భూమి తమకు దక్కేలా చూడాలని విశాఖపట్నం జిల్లా నక్కవానిపాలెంకు చెందిన ధర్మాల ఆదిలక్ష్మి విజ్ఞప్తి చేసింది.
- బాపట్ల జిల్లా చుండూరు మండలానికి చెందిన మారసాని సాంబయ్య విజ్ఞప్తి చేస్తూ.. కబ్జాదారులతో అధికారులు కుమ్మక్కై తమ పొలానికి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి భూమిని కొట్టేసేందుకు కుట్ర చేస్తున్నారని... తనకు న్యాయం చేయాలని గ్రీవెన్స్ లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశారు.
- ఎన్టీఆర్ జిల్లా నున్న గ్రామానికి చెందిన ఈడే పద్మావతి విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం తమకు తీవ్ర అన్యాయం చేసిందని.. తమ పొలంలోని మామిడి చెట్లను నరికి పేదలకు ఇళ్లకోసం అంటూ తమ భూమిని తీసుకుని ఎటువంటి పరిహారం ఇవ్వకుండా దగా చేశారని.. భూమిలో నిర్మాణాలు చేపట్టారని.. తమకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని పద్మావతి నేతలకు మొర పెట్టుకుంది.
- విశాఖ జిల్లా నక్కపల్లి మండలం మూలపర్రు గ్రామానికి చెందిన గంపా అమ్మాణి విజ్ఞప్తి చేస్తూ.. విశాఖ చెన్నై కారి డార్ భూసేకరణలో భాగంగా తన ఇంటిని పూర్తిగా కోల్పో వాల్సి వస్తోందని.. ఈ దృష్ట్యా తన ఇంటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని ఆమె వేడుకుంది.
- కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం గోరింట గ్రామానికి చెందిన రామిశెట్టి లక్ష్మణ రావు విజ్ఞప్తి చేస్తూ.. తమ ఇంటి తగాదాల్లో పాస్టర్ జోషప్ రాజ్ ప్రసాద్ కలుగ చేసుకుని అతను, అతని భార్య తమ వద్ద నుండి దాదాపు రూ. 25 లక్షల రూపాయల విలువ చేసే బంగారం తీసుకుని తమకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని.. వారిపై చర్యలు తీసుకుని తమకు వారి వద్దనుండి బంగారం ఇప్పించాలని వేడుకున్నారు.
- పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం వెంకటాయపాలెంకు చెందిన పలువురు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ.. 2014 -19 టీడీపీ ప్రభుత్వంలో తమ గ్రామం నుండి మన్నె సుల్తాన్ పాలెం గ్రామానికి మధ్య రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు అయ్యాయని.. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని పట్టించుకోలేదని..గుంతల రోడ్డులో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. దయచేసి రోడ్డు నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

07

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 24, ఆగస్టు 2023 ||

# సాయిబాబా జన్మదిన వేడుకలకు గవర్నర్ రాక




**పుట్టపర్తి, మహానాడు:** పుట్టపర్తిలో భవాన్ శ్రీసత్యసాయిబాబా జన్మదిన వేడుకలకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుట్టపర్తికి విచ్చేసిన గవర్నర్ కు రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి ఎస్.సవిత, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) హిందూపురం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కొర్లకుంట ఆంజనేయులు గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు. గవర్నర్‌కు ఎమ్మెల్యే పల్లె సింధూర మెమెంటోను బహూకరించారు.

వీరితో పాటు గవర్నర్‌ను కలిసిన వారిలో కూటమి పార్టీ నాయకులు కొండమ రాజు, జ్యోతి ప్రసాద్, లాయర్ హరి కృష్ణ, సూరి, సామకోటి ఆదినారాయణ తదితరులు ఉన్నారు. అక్కడి నుంచి ప్రశాంతి నిలయంలో జరిగే బాబా వేడుకల్లో గవర్నర్‌తో పాటు మంత్రి, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి పాల్గొన్నారు.




## స్వర్ణాంధ్ర సాధనకు దశ సూత్రాలు!

- పేదరిక నిర్మూలనే ఎజెండాగా విజన్-2047 ఆవిష్కరణ
- ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**కాకానీ నగర్, మహానాడు:**

రాష్ట్రంలోని సహజ వనరులను వినియోగించుకుంటూ, రాష్ట్ర స్థితిగతులు పూర్తిగా మార్చేలా స్వర్ణాంధ్రప్రదేశ్-2047 పేరుతో 10 సూత్రాల ప్రణాళికను కూటమి ప్రభుత్వం సిద్ధం చేసిందని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం, ప్రతి ప్రాంతానికీ ప్రయోజనం కలిగేలా.. సహజ వనరులను అభివృద్ధికి ఉపయోగించుకునేలా ఈ దశ సూత్రాలను రూపొందించారన్నారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ఆవిష్కరించిన విజన్-2047లో.. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన ప్రధాన ఎజెండాగా ఉన్నాయన్నారు. నైపుణ్యం గల మానవ వనరుల అభివృద్ధి, ప్రపంచస్థాయి ఉత్తమ రవాణా సదుపాయాలు, డీప్‌టెక్ పరిజ్ఞానానికి పెద్ద పీట వేశారని వివరించారు.

### సౌమ్యను కలిసిన కూటమి నేతలు, అధికారులు

గతంలో ఎన్నడూ లేని విధంగా శాసనసభలో చీఫ్ విప్ సహా విప్‌లుగా 16 మందిని, శాసన మండలిలో చీఫ్ విప్ సహా నలుగురిని విప్‌లుగా ప్రభుత్వం నియమించన సంగతి విదితమే. రాష్ట్ర విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను శనివారం కూటమి నేతలు, అధికారులు కాకానీ నగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తంగిరాల సౌమ్యను ప్రభుత్వ విప్‌గా నియమించడం పట్ల దుస్సాలువాతో సత్కరించి, అభినందించారు.

### బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా : సౌమ్య

నాపై పెట్టిన నమ్మకం మేరకు సమర్థంగా నిరూపించుకుని సేవలు అందిస్తానని ప్రభుత్వ విప్, ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పార్టీకి, కూటమి పక్షాలకు ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువస్తానని స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి!

- పత్తి రైతు సమస్యలపై స్పందించి వేగంగా పరిష్కరించాం
- జడ్పీ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:** పత్తి రైతుల సమస్యలు తెలుసుకోగానే మొట్టమొదటగా మేమే స్పందించాం. వేగవంతమైన నిర్ణయాలతో పత్తి కొనుగోలు, సీసీఐ కేంద్రాల ప్రారంభం తదితర నిర్ణయాలు జరిగాయి. ఇంకా ఏదైనా సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురండి పరిష్కరిస్తామని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్



పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

స్థానిక జెడ్పి కార్యాలయంలో శనివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు రైతు సమస్యలు, గణాంకాలపై అధికారులను కొన్ని నివేదికలు అడిగారు. ఈ క్రాప్, పంట బీమా సౌకర్యం, కౌలు కార్డులు తదితర అంశాలపై జడ్పీ సమావేశంలో చర్చలు జరిగాయి. అనంతరం విలేకరులతో పెమ్మసాని మాట్లాడుతూ వరి, పత్తి తదితర వ్యవసాయ సంబంధిత సమస్యలు, రైతాంగ సమస్యలపై సమావేశంలో చర్చలు జరిగాయి అన్నారు. ఆయా సమస్యలపై కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా, రైతులకు ఉపయోగపడేలా పనిచేస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ క్రిష్టియాన, బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనందబాబు, కలెక్టర్ నాగలక్ష్మి, బాపట్ల జాయింట్ కలెక్టర్ ప్రాకర్ జైన్, ఎమ్మెల్సీలు లక్ష్మణరావు, యేసు రత్నం, జడ్పీ సీఈవో జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కూటమిని ఆశీర్వదించిన 'మహారాష్ట్ర'!

- జార్ఖండ్ ఫలితాలపై సమీక్షించుకుంటాం..
- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**గన్నవరం, మహానాడు:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఎన్డీఏ కూటమి తో కలిసి ఘనవిజయం సాధించిన సందర్భంగా భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు. జార్ఖండ్ లో స్వల్ప మెజారిటీతో బీజేపీ కూటమి ప్రభుత్వం ఓటమి గల కారణాలు సమీక్షిస్తాం.... మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమిలో బీజేపీ ఓడిపోతుందని చాలామంది ఫలితాలకు ముందే చెప్పారు... మహారాష్ట్ర ప్రజలు బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఈ మేరకు ఆమె శనివారం హైదరాబాద్ వెళుతూ మీడియాతో ఏమన్నారంటే..



విభజించు.. పాలించు.. కులగణన చేసి పాలించు.. అనే కాంగ్రెస్ ఇండియా కూటమి పార్టీ నినాదానికి ప్రజలు స్వస్తి పలికారు.. ఎన్డీఏ కూటమి బీజేపీతో కలిసి నరేంద్ర మోడీ జీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందటమే కాకుండా సురక్షితంగా ఉంటుంది. ప్రజలు నమ్మిఅం సాత్ ఏక్ హై అనే నినాదంతో ఎన్డీఏ కూటమి విజయాన్ని ప్రజలు పట్టం కట్టారు.

ఎన్డీఏ కూటమి విజయానికి వేసిన ఓట్లు కాదు మహారాష్ట్ర అభివృద్ధికి ప్రజలు వేసిన ఓట్లు. మహారాష్ట్ర జార్ఖండ్ ఎన్డీఏ కూటమికి ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు.





## మొక్కలతో కాలుష్య నివారణ

- ఫల, పుష్ప ప్రదర్శన-2024లో ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ, మహానాడు:**

రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ, అర్బన్ గ్రీనరీ, ఉద్యానవన శాఖ సహకారంతో పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్దార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఫల, పుష్ప ప్రదర్శన-2024ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం సందర్శించారు. శివనాథ్‌కు సంస్థ నిర్వాహకులు స్వాగతం పలికారు. ఈ ఎగ్జిబిషన్ కు విచ్చేసిన సందర్భంగా ఎంపీ మొక్కను నాటారు.

అలాగే ఈ ప్రదర్శనల శాలలో వెస్ట్ మెటీరియల్‌తో విద్యార్థులు తయారు చేస్తున్న వస్తువులను కేశినేని శివనాథ్ ఆసక్తి గా తిలకించారు. నేచురల్ ఫార్మింగ్ పద్ధతిలో పండించిన పూలు, పండ్లు, కూరగాయల స్టాల్స్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శన శాలలో అందుబాటులో వున్న దేశీయ, అంతర్జాతీయ పూలమొక్కలు, పలు రకాల పండ్ల మొక్కలు, గార్డెన్ అలంకరణ వస్తువులు, ఆర్గానిక్ ఎరువులు, ఆర్గానిక్ ఆహార పదార్థాలు గురించి రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు ఎస్.ఉషారాణి కేశినేని శివనాథ్‌కు వివరించారు.

అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాటాడుతూ ఈ ప్రదర్శన శాలలో ఏర్పాటు చేసిన బెస్ట్ ఫ్రమ్ వెస్ట్ అనే ప్రొగ్రామ్ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించటానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజంలో మొక్కలు పెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కాలుష్య నియంత్రణ ఒక చెట్ల పెంపకంతోనే సాధ్యమన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే నేచురల్ ఫార్మింగ్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రోజ్ సోసైటీ తన సహకారం ఎప్పుడు వుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, రోజ్ సోసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ జి.లక్ష్మి ఇన్‌ఛార్జి పద్మప్రియ, మీడియా కో ఆర్డినేటర్ అబ్బూరి రత్న లక్ష్మి, రోజ్ కమిటీ సభ్యులు అట్లూరి సుమ, లక్ష్మి తులసీ, సీతామహాలక్ష్మి, ఉమా, ఛాయ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో భూ కబ్జాలకు అంతే లేదు...

- కూటమి హయాంలో అవి చెల్లవ్
- వైసీపీ పాలనలో నాయకులు అధికారులు కుమ్మక్కు
- రాత్రికి రాత్రే రికార్డులు మార్చేసి స్వాధీనం చేసుకున్నారు
- భూ దురాక్రమణ నిరోధక చట్టం-2024 భూ రాక్షసుల పాలిట గొడ్డలి
- కబ్జాకు గురైన భూములను వెనక్కి తెస్తాం.. పేదలకు న్యాయం చేస్తాం
- దురుద్దేశంతో కబ్జా చేస్తే.. 10 నుండి 14 ఏళ్ల జైలు, భారీ జరిమానా
- సహకరించిన అధికారుల ఆస్తులు సీజ్, ఏడేళ్ల వరకు జైలు
- మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య హెచ్చరిక




**మంగళగిరి, మహానాడు:** పేదల ఆస్తులు, భూములను రక్షించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని.. దానికి భూ భక్షకుల భరతం పట్టేందుకు కూటమి ప్రభుత్వం భూ దురాక్రమణ నిరోధక చట్టం 2024 లను తెచ్చిందని.. మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య అన్నారు. ఇక్కడి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో భూ కబ్జాలకు అంతే లేదు. జగన్ పాలనలో నాయకులు అధికారులు కుమ్మక్కై యథేచ్ఛగా భూ దోపిడీకి తెరలేపారు. ప్రజల భుముల రికార్డులను రాత్రికి రాత్రే మార్చి కొట్టేశారు. నేడు ప్రజల భూములకు రక్షణ కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చట్టం తెచ్చింది. కూటమి ప్రభుత్వం తెచ్చిన భూ దురాక్రమణ నిరోధక చట్టం 2024 ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఈ బిల్లును స్వాగతిస్తున్నారు. రెవెన్యూ శాఖలో కొంత మంది అధికారులు భూ రికార్డులను తారుమారు చేస్తున్నారు. అధికారుల తీరు మారకుంటే కఠిన చర్యలు ఉంటాయి.

గతంలో వోక్స్ వ్యాగన్ ఊసెత్తితే అధునాతనంగా వచ్చిన కొత్త కారు గుర్తుకు వచ్చేది.. కాని అక్కడ మనకు కనిపించేది బొత్స రాజకీయ కుళ్లు చరిత్ర 11 కోట్ల భూ కుంభకోణం.. నేడు ఆ 11 మంది ఎమ్మెల్యేల సావాసం. ఉత్తరాంధ్రలో రెండు వేల ఎకరాలకు పైగా బొత్స కుటుంబం భూములను కొట్టేశారు. ధర్మవరంలో గుడ్ మార్నింగ్ పేరుతో కేతిరెడ్డి సోషల్ మీడియాలో ఫోజ్ లు కొట్టి... వెనుక చెరువులను మింగేశాడు. రూ. 30 కోట్ల విలువైన 160 ఎకరాల భూములను కొట్టేసి మాజీ మంత్రి ఉషాశ్రీ తన భర్త పేరు పై రిజిస్ట్రేషన్ చేయించుకుంది. ఇలా లెక్కలేనంత మంది భూ రాబంధులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం వారి భరతం పట్టేందుకే భూ దురాక్రమణ నిరోధక బిల్లు తీసుకు వచ్చింది. కోర్టుల్లో ఉన్న కేసులు అన్నీ కూడా వైసీపీ నేతల కబ్జాలపైనే ఉన్నాయి. అందుకే పేదల ఆస్తులకు కూటమి రక్షణ కల్పించేందుకు బలమైన చట్టం తీసుకు వచ్చింది. కబ్జాలకు పాల్పడితే 10 నుండి 14 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు అత్యధికంగా జరీమాన విధిస్తారు.

ఉద్దేశ పూర్వకంగా తప్పు చేసిన, కబ్జాదారులకు సహకరించిన అధికారులపై కూడా కఠిన చర్యలతో పాటు.. వారి ఆస్తులను కూడా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. సంవత్సరం నుండి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడేలా కొత్త చట్టం తీసుకొచ్చింది. పేదల భూములను రక్షించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నడుం కట్టారు.. కబ్జా భూములను పూర్తి స్థాయిలో వెనక్కి తీసుకు రావడనాకి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.

పేదలకు సెంటు భూములంటూ లక్షలాది ఎకరాలను వైసీపీ నాయకులు కబ్జా చేశారు. ఖాళీగా భూమి కనిస్తే ఆక్రమించుకున్నారు. ఇలాంటి జగన్ రెడ్డిని ఆయన ఎమ్మెల్యేలను తరిమి తరిమి కొట్టాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాన్ని రాంగ్ రూట్ లో తీసుకెళ్లేందుకు జగన్ రెడ్డి ఇంకా సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నాడు. జగన్ రెడ్డి అబద్దాలను ప్రజలు ఒక కంట కనిపెట్టాలి.





## కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది

- సంబరాల్లో బీజేపీ మీడియా ఇన్‌ఛార్జి పాతూరి

**విజయవాడ, మహానాడు:**

మహారాష్ట్ర లో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) విజయాన్ని సాధించిన సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని తాకేలా నిర్వహించారు. బాణాసంచా కాలుస్తూ చేసిన నినాదాలు మిన్నంటాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిందాబాద్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. విజయోత్సవాన్ని ఆ పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా పార్టీ మీడియా ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం ఏమన్నారంటే... మహారాష్ట్ర లో బీజేపీ గెలుపుతో దేశ ప్రజలందరూ సంబరాలు చేసుకుంటున్నారు.

కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది. దేశ వ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ లలో మంచి విజయాలు నమోదు చేశాం. దేశ ప్రజలు బీజేపీ వెంట, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెంట ఉన్నారు. ఆర్థిక రాజధాని అయిన మహారాష్ట్ర లో బీజేపీ విజయం సాధించటం గొప్ప పరిణామం. మరాఠా ప్రజలు బీజేపీ పక్షాన ఉన్నారు. మూడోసారి ప్రధాని అయిన మోదీ ఒక గేమ్ చేంజర్ గా దేశ ప్రజలకు కనపడుతున్నారు. ప్రపంచం వ్యాప్తంగా ఏ దేశ ప్రధానిని కలిసినా మోదీ లాంటి నాయకత్వ కృషిని గుర్తిస్తున్నారు. జీడీపీలో 26 శాతం మహారాష్ట్రం నుంచి వస్తుంది. ఈ గెలుపు అనేది భారతదేశ ప్రతిష్ఠని పెంచింది.

ముంబై ప్రజలు జాతీయ వాదాన్ని బలపరిచారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం ఏమన్నారంటే.. తెలంగాణ కాంగ్రెస్ మహారాష్ట్రలో డబ్బులు వెదజల్లితే కాంగ్రెస్‌ను మరాఠీలు తిరస్కరించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ప్రచారం చేసిన ప్రాంతంలో బీజేపీ గెలుపు సాధించింది. విదర్భలో బలం పుంజుకుంది.

ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్ లలో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించింది. ఈ కార్యక్ర మంలో బీజేపీ నేతలు ఉప్పలపాటి శ్రీ నివాస్ రాజు, మువ్వల వెంకట సుబ్బయ్య, పీయూష్ దేశాయ్, నాగలక్ష్మి, రత్నకుమారి, మాదల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి శనివారం పరామర్శించారు. భూపతిరాజు శ్రీనివాస వర్మ తండ్రి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న పురందేశ్వరి ఢిల్లీ నుండి నేరుగా భీమవరం చేరుకుని వర్మ కుటుంబ సభ్యులు ను పరామర్శించి ధైర్యం చెప్పారు.



పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజును పలకరించారు. రాజు.. గవర్నర్‌కి ఆహ్వానం పలుకుతున్న సమయంలో టీటీడీ సభ్యుడిగా ఎన్నికైయ్యారు కదా మీరు అంటూ గవర్నర్ గుర్తుపట్టడంతో ఎమ్మెల్యే ఉబ్బితబ్బిబ్బైయ్యారు.



గుంటూరు సంపత్ నగర్‌లోని శారదా పీఠానికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టీస్ ఎస్ వి ఎన్ భట్టిని శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.యస్.బి.జి.పార్థ సారథి, కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయపరమైన మద్దతు అందేలా చూస్తాం...

### కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు, మహానాడు:**

వైద్య వృత్తి అనేది నేడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పనిచేయాల్సి వస్తోంది. వ్యక్తిగత జీవితాన్ని కుటుంబ జీవితాన్ని త్యాగం చేస్తూ పనిచేయగల వృత్తి వైద్య వృత్తి మాత్రమే. అలాంటి వైద్యులకు ఎదురయ్యే ఎన్నో ఇబ్బందుల రీత్యా న్యాయపరమైన మద్దతు తీసుకునేలా ప్రయత్నిస్తానని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరులోని స్థానిక గుంటూరు మెడికల్ కాలేజీలోని సీఎం సిఏఎన్‌ఏ ఆడిటోరియం లో శనివారం జరిగిన ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ 66వ వార్షిక రాష్ట్రీయ సమావేశం లో విశిష్ట అతిథిగా పాల్గొని, మాట్లాడారు.

తొలుత ఐఎంఏ నేషనల్ ప్రెసిడెంట్ గా డాక్టర్ గార్లపాటి నందకిషోర్ కి ఐఎంఏ సభ్యులు బాధ్యతలు అందజేశారు. సీనియర్ వైద్యులు కొండబోలు బసవ పున్నయ్య, జీవీ కృష్ణారావు, మద్దినేని గోపాలకృష్ణలకు ఐఎంఏ అసోసియేషన్ సభ్యులతో కలిసి డాక్టర్




పెమ్మసాని సత్కరించారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ వైద్యుల కోసం అండగా ఐఎంఏ పని చేస్తున్న విధంగానే తన వంతు నేను కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ ఏపీ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి.నందకిషోర్, ఐఎంఏ ఆల్ ఇండియా మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ జి.సమరం, ఐఎంఏ ఏపీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం. జయ చంద్ర నాయుడు, ఐఎంఏ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్. వి అశోకన్(న్యూఢిల్లీ), ఐఎంఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్ జి.నాయక్, ఐఎంఏ తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ డి.ద్వారకానాథ్ రెడ్డి, డాక్టర్ ఎం జె సి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 24, ఆగస్టు 2023 ||


# ప్రజా వేదికలో పాల్గొనే మంత్రులు, నాయకుల వివరాలు

**మంగళగిరి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుశారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో "ప్రజా వేదిక" కార్యక్రమం జరుగుతున్న విషయం విదితమే.

2024 వనంబర్ 25న సోమవారం నుండి ప్రజావేదిక కార్యక్రమంలో మంత్రులు, పార్టీ నాయ కులు పాల్గొంటారు. పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారు. ప్రజల వద్ద నుండి వారు అర్జీలు స్వీకరిస్తారు.

**25.11.2024 :** ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పీతల సుజాత

**26.11.2024 :** పార్లమెంట్ పార్టీ ప్రెసిడెంట్ నెట్టం రఘురాం, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవి రెడ్డి, ఏపీ కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పీవీజీ కుమార్.

**27.11.2024 :** మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తక్ అహ్మద్.

**28.11.2024 :** మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర భవన, ఇతర భవన నిర్మాణ కార్మికుల సలహా కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు.

**29.11.2024 :** మంత్రి గుమ్మడి సంధ్య రాణి, చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్.

**30.11.2024 :** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఏపీఎఫ్డిసి చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు.

# మోదీ గొప్ప నాయకత్వానికి మహారాష్ట్ర విజయమే నిదర్శనం

- బీజేపీ నేత జూపూడి రంగరాజు

**గుంటూరు, మహానాడు:** మహారాష్ట్ర ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) మహాయుతి కూటమి 230 సీట్లకు పైగా ఘనవిజయం సాధించిన సందర్భంగా ఆ పార్టీ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో శంకర్ విలాస్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున



బాణసంచా కాల్చి మిఠాయిలు పంచపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి మహారాష్ట్ర ప్రజలు మద్దతుగా నిలిచారని, మహారాష్ట్ర ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు విశ్వాసంతో ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు భారతదేశం అభివృద్ధి పథంలో ముందంజ వేస్తుందనే నమ్మకానికి సంకేతమని అన్నారు.

ప్రపంచదేశాల్లో భారతదేశాన్ని ముందువరుసలో నిలిపిన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఈ విజయమే నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి కాలం చెల్లింది దేశ వ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, బీహార్‌లలో మంచి విజయాలు నమోదు చేశామన్నారు. దేశ ప్రజలు బీజేపీ వెంట, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెంట ఉన్నారు.

ఆర్థిక రాజధాని అయిన మహారాష్ట్ర లో బీజేపీ విజయం సాధించటం గొప్ప పరిణామం... మరాఠా ప్రజలు బీజేపీ పక్షాన ఉన్నారనేదానికి ఈ ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదర శ్రీనివాసరెడ్డి, యడ్లపాటి స్వరూపరాణి, శనక్కాయల ఉమాశంకర్, పాలపాటి రవికుమార్, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, నేరళ్ళ మాధవరావు, చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ఉన్మాదులను కట్టడి చేస్తాం

- ఎమ్మెల్యే గల్లా మాధవి



**గుంటూరు, మహానాడు:** సోషల్ మీడియాను వేదికగా చేసుకొని, అసభ్యకరమైన పదజాలం, అసత్య ఆరోపణలతో చెలరేగిపోయే సోషల్ మీడియా ఉన్మాదులని చట్టపరంగా కట్టడి చేస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి హెచ్చరించారు. ఆమె క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పురాణాల్లో రాక్షసుల మాదిరిగా సోషల్ మీడియాలో కూడా ఉన్మాదులు ఉన్నారని అటువంటి వారు మహిళల పట్ల, వారి కుటుంబ సభ్యుల పట్ల అనాగరిక భాషలో చెలరేగిపోయే వారికి తమ కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమా వేశాలు చాలా బాగా జరిగాయని నగరంలో కుక్కల బెడద, టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు, ఖాళీ స్థలాల వలన జరుగుతన్న ఇబ్బందులు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కట్టడి విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ సమావేశాలు చూసినప్పుడు చాలా బాధ, ఆవేదన కలిగేదని, గత మంత్రులు, ఎమ్మెల్యేల భాష అత్యంత జుగుప్స కరంగా ఉండేదని, అందుకే తమ నాయకుడు చంద్రబాబు నాయుడు దానిని "కౌరవ సభ"గా అభివర్ణించారని, కాని నేడు అసెంబ్లీ సమావేశాలు చాలా హుందాగా నడుస్తున్నాయని, సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్ళటానికి తన లాంటి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన వారికి అవకాశం దొరికిందని హర్షం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అతని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోతే పదవులకు రాజీనామా చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీకి రాని వారికి ఆ పదవులు ఎందుకని ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రశ్నించారు

## సిటీ కేబుల్ ప్రసారాలకు

# గుండాల అడ్డు!

- ఎక్కడికక్కడే వైర్ల కట్
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు
- ఎం.డి పొట్లూరి సాయిబాబు ఆందోళన

**విజయవాడ, మహానాడు:** మాస్టర్ ఛానల్ కమ్యూనిటీ నెట్ వర్క్ (సిటీ కేబుల్) ద్వారా గత 30 సంవత్సరాలుగా వినియోగదారులకు నాణ్యమైన కేబుల్ ప్రసారాలు అందిస్తున్నాం. గత 15 రోజులుగా పెనమలూరు ప్రాంతంలో కేబుల్ ప్రసారాలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. కొన్ని శక్తులు కావాలనే కుట్రపూరితంగా లక్షలాది రూపాయలు విలువ చేసే కేబుల్ వైర్లను కత్తిరించి ప్రసారాలకు ఆటంకం కలిగిస్తున్నారని సిటీ కేబుల్ ఎండి పొట్లూరి సాయిబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాతో ఏమన్నారంటే.. ఈ ఘటన వెనుక లోకల్ వ్యక్తులు ఉన్నట్లు గా అనుమానం వ్యక్తం చేస్తున్నాం . కేబుల్ వైర్ల కత్తిరింపు ఘటన పై పెనమలూరు సిఐ, కు కృష్ణాజిల్లా ఎస్పీ కి కూడా ఫిర్యాదు చేశాం. కొంతమంది గుండాలు మా కేబుల్ ఆపరేటర్లను బెదిరించి సిటీ కేబుల్ సిగ్నల్ మార్చమని బలవంతం చేస్తున్నాం. ఈ ఘటన ల పై న్యాయపరంగా ముందుకు వెళతాం. పెనమలూరు పరిసర ప్రాంత వినియోగదారులు సహకరించాలి.. సాధ్యమైనంత త్వరలో ప్రసారాలను నిరంతరాయంగా అందిస్తాం.

గత 30 సంవత్సరాలుగా మాస్టర్ ఛానల్ న్యాయబద్ధమైన వ్యాపారం చేస్తుందని లీగల్ అడ్వైజర్, హై కోర్ట్ న్యాయవాది పాలేటి మహేష్ పేర్కొన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. సిటీ కేబుల్ నెట్ వర్క్ పై కావాలని కొంతమంది కుట్రలు చేస్తున్నారు. పోలీస్ అధికారులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సహకారంతో సిటీ కేబుల్ వైర్లను కత్తిరిస్తున్నారు. పోలీసులు, లోకల్ గుండాలు సిటీ కేబుల్ ఆపరేటర్లను బెదిరిస్తున్నారు. కేబుల్ వైర్లు కత్తిరింపు ఘటనల పై పెనమలూరు పోలీస్ స్టేషన్ లో ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. తమ ఫిర్యాదు పై పెనమలూరు ఇన్స్పెక్టర్ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఘటన పై హైకోర్ట్‌లో రిట్ పిటిషన్ కూడా వేశాం. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇలాంటివి సరికాదు... చట్టబద్ధంగా వ్యాపారం చేసుకుంటుంటే ప్రభుత్వ అధికారులు గుండాలకు సపోర్ట్ చేయడం సరికాదు. వారి మీద కఠిన చర్యలు తీసుకునే వరకు లీగల్ గా పోరాడుతాం. అధికారులు, పోలీసులు మాఫియా లకు అడుగులకు మడుగులు ఒత్తడం సరికాదు.





# పల్నాడు ప్రజలందరి గౌరవ సూచికగానే 'చీఫ్ విప్'

- జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో నమ్మకంతో తనకు అప్పగించిన అసెంబ్లీలో చీఫ్ విప్ పదవిని పల్నాడు ప్రజలు అందరికీ దక్కిన గౌరవంగానే భావిస్తానని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈ పదవి రావడానికి అవకాశం ఇస్తూ 3వసారి భారీ ఆధిక్యంతో గెలిపించిన వినుకొండ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని, జన్మంతా కష్టపడ్డా వారి రుణం తీర్చుకోలేనన్నారు. చంద్రబాబు అప్పగించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తిస్తానని, కష్టపడి పనిచేసి చీఫ్ విప్ పదవితో పాటు ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చేలా చేస్తామని పేర్కొన్నారు. చీఫ్ విప్ హోదాలో మొదటిసారి నియోజకవర్గంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే జీవీకి శనివారం పండగ వాతావరణంలో సంబరాల స్వాగతం లభించింది.

శావల్యాపురం మండలం గంటావారిపాలెం నుంచి వినుకొండ శివయ్య స్థూపం సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహా పలువురు ముఖ్యనాయకులు స్వాగత ర్యాలీలో పాల్గొన్నారు. స్థూపం సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో జీవీ ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు పల్నాడు జిల్లాకు పదేళ్ల పాటు పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించారని, ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు పల్నాడులో అన్ని స్థానాలు గెలిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకపై చంద్రబాబు బాటలో స్వర్ణాంధ్రప్రదేశ్-2047ను సాధించడమే తమందరి లక్ష్యమని తెలిపారు. పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలమంతా సమష్టిగా కష్టపడతామని, కొండంత అండగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారన్నారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలో గోదావరి-పెన్నా అను సంధానం తప్పనిసరిగా సాధ్యపడుతుందన్నారు. గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వలో కలుపుతామని, సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడే గోదావరి జలాలతో 2 పంటలు పండించుకుంటామని, రానున్న 3-4 సంవత్సరాల్లోనే ఇది జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు జీవీ ఆంజనేయులును చీఫ్ విప్‌గా నియామకం అభినందించదగిన విషయమన్నారు.

ప్రజలకు పనిచేస్తేనే, ప్రజలు ఆశీర్వదిస్తేనే ఇవన్నీ వస్తాయనే విషయం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. హామీల అమలు విషయంలో ఎవరు కంగారు పడాల్సిన పనిలేదని కూటమి ప్రభుత్వం వచ్చి 4 నెలలే అయిన విషయం గుర్తు పెట్టుకోవాల న్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల, నరసరావుపేట ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల విద్యకు పెట్టనికోటలుగా గురుకుల పాఠశాలలు!

- మంత్రులు డోలా, గొట్టిపాటి, ఎంపీ లావు, చీఫ్ విప్ జీవీ

**వినుకొండ, మహానాడు:** రాష్ట్రంలో పేదల విద్యకు గురుకుల పాఠశాలలు, వసతిగృహాలు పెట్టని కోటలుగా పనిచేస్తున్నాయని మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. అలాంటి గురుకుల వ్యవస్థకు నాంది పలికింది దివంగత ఎన్టీ ఆర్ అని, వాటిని అభివృద్ధి చేసి గుర్తింపు తెచ్చింది సీఎం చంద్రబాబు అని వ్యా కొనియారు. వినుకొండ ఎన్నెస్పీ కాలనీ స్థలంలో నిర్మించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వసతి గృహాన్ని శనివారం సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు.



ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి డోలా... వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆడపిల్లల కోసం సింగరాయకొండలో ప్రత్యేకంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంటర్ తర్వాత కొంతమంది పిల్లలు పెళ్లిళ్లకు వెళ్తున్నారని, ఆ పరిస్థితి లేకుండా వారి భద్రత కోసం చదువుకునే హక్కు ఉండాలనే ఉద్దేశంతో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలు తీసుకొస్తామన్నారు. గురుకులాల్లోనే ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలూ ప్రారంభించే ఆలోచనలో ఉన్నామన్నారు. గురుకులాల్లో ప్రత్యేక శిక్షణతో ఈ సంవత్సరం పిల్లలు తొలి ప్రయత్నంలోనే 42 మంది ఎంబీబీఎస్ సీట్లు సంపాదించారన్నారు. ఐఐటీ నీట్ అకాడమీలు 3 ఉన్నాయని, ఈ మూడింటి నుంచి 42 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించారన్నారు. 65 మందికి ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ కళాశాలల్లో ట్రిపుల్ ఐటీ సీట్లు వచ్చాయన్నారు.

ఇంకొక 7 ఐఐటీ నీట్ శిక్షణ కళాశాలలు రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించబోతున్నామన్నారు. సిబ్బందికి సంబంధించిన ఇంటర్వ్యూలు పూర్తైనట్లు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పేద, ఈరోజు సమాజంలో కలిసి మెలిసి ఉంటున్నామంటే అంబేద్కర్ రాజ్యాంగం వల్లేనని అన్నారు. అందరు కష్టపడి చదువుకోవాలని, తల్లిదండ్రులంతా గ్రామాల్లో కష్టపడి పని చేస్తున్నారని వారి కలలు తీర్చేలా విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ఎంపీ లావు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెరగడం ఎంత ముఖ్యమో, ఉన్న విద్యార్థులకు మంచి వసతులు, అన్ని కల్పించడం అంతే ముఖ్యమన్నారు. దాంట్లో భాగంగానే వినుకొండలో వసతిగృహాన్నిఏర్పాటు చేసినట్టు తెలిపారు.

అనంతరం మాట్లాడిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు దేశంలో, రాష్ట్రంలో అసమానతలు తొలగి పోతున్నాయని, బలహీన వర్గాలతో పాటు దళితులు కూడా చదువుకుని నవసమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారంటే కారణం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల, నరసరావుపేట ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అంటే ఇతరుల హక్కులను గుంజుకోవడం కాదు

- మాదిగలకు అండగా కాంగ్రెస్ పార్టీ
- డిసెంబర్ 14 లోపు క్యాబినెట్ సబ్ కమిటీకి వన్ మెన్ కమిషన్ నివేదిక
- మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

**నల్గొండ,మహానాడు:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నల్గొండలోని NG కళాశాల మైదానంలో జరిగిన మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. వర్గీకరణ అంటే ఇతరుల హక్కులను గుంజుకోవడం కాదన్నారు . జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు న్యాయం జరగడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాదిగలు వేలాది సంఖ్యలో హాజరయ్యారు. మాదిగ, ఉప కులాలు ఆర్థికంగా, సామాజికంగా స్థిరపడాలని ఇతర కులాల హక్కులను గౌరవిస్తూ మాదిగలకు రావాల్సిన హక్కుల ను, ఉద్యోగ అవకాశాలను సాధించుకోవాలని అన్నారు.

ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే దళితులకు భూములు కేటాయించడం జరిగిందన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మాదిగలకు అండగా ఉంటుందని అన్నారు. మాదిగ జాతిలోని ఉపకులాలు అన్ని కూడా సమాన వాటా కోసం కొట్లాడాలని దేశంలో జనాభా ప్రాతిపదికన అందరికీ సమానమైన రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ మాదిగలకు ఎలాంటి న్యాయం జరగలేదని, ప్రతి మాదిగ బిడ్డ తమ ఆలోచనలను పెంపొందించుకోవాలని, తమ పిల్లల భవిష్యత్తు కోసం పోరాడాలని హక్కుల సాధనలో నిరంతరం పోరాడుతూనే ఉండాలని అన్నారు...





ఉత్తరప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రంలో మాయావతి ముఖ్యమంత్రి అయ్యారని, అందరూ సంఘటితంగా ఉంటేనే ఏదైనా సాధించు కోవచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను రాష్ట్రంలో అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ ప్రకటించారన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ వర్గీకరణ అమలుపై వన్ మ్యాన్ కమిషన్ ను నియమించడం జరిగిందన్నారు.

అందులో భాగంగా వన్ మాన్ కమిషన్ 60 రోజుల్లో మాదిగ, మాదిగ ఉపకులాలు తమ అభిప్రాయాలను ఫిర్యాదులను సూచనలను డిసెంబర్ 14 వ తేదీ వరకు బూర్గుల రామకృష్ణారావు భవన్ లోని కమిషన్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా, ఈమెయిల్ ఆధారంగా అందజేయాలని మంత్రి ఈ ఆత్మీయ సమ్మేళనంలో వెల్లడించారు. డిసెంబర్ 14 లోపు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా వన్ మెన్ కమిషన్ నివేదిక తయారుచేసి క్యాబినెట్ సబ్ కమిటీకి అందజేస్తుందన్నారు. నివేదికను అసెంబ్లీలో ముఖ్యమంత్రి సహకారంతో ప్రవేశపెట్టి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేశామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ దళితుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు.

ఎస్సీ సబ్ ప్లాన్ మొదటి సమావేశాన్ని ఇదే నల్గొండ పట్టణంలో నిర్వహించామన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాలను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. జనాభా ప్రతిపాదికన తమ హక్కులను సాధించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు అందుకు తెగింపు అవసరమన్నారు. ప్రజల్లో ఉన్న అభద్రత భావాన్ని తొలగించేలా నిబద్ధతతో మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకత్వం పనిచేయాలన్నారు. ఈ పోరాటం హక్కులను సాధించడం కోసం అన్నారు. మాదిగలు ఆత్మగౌరవంతో జీవించేలా తమ హక్కులను సాధించుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, మాన కొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ , కాలే యాదయ్య, ఏ ఐ సి సి ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, ప్రొఫెసర్ కాసిం, ప్రొఫెసర్ మల్లేశం, పిడమర్తి రవి, కొండేటి మల్లయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరేష్ , మాదిగ, మాదిగ ఉపకులాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు, నల్గొండ జిల్లా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 24, ఆగస్టు 2023 ||







## పుష్ప2తో డాల్బీ విజన్ స్టార్ట్

డాల్బీవిజన్ టెక్నాలజీ దీని గురించి ప్రస్తుతం తెలియని వారు ఎవ్వరూ ఉండరు. ఆడియన్స్‌కి ఇదొక విభిన్నమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇస్తుంది. ప్రస్తుతం ఈ టెక్నాలజీని అన్నపూర్ణ స్టూడియోస్ లో కొత్తగా డాల్బీ విజన్ ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇఫ్ఫీ సినీ వేడుకలో పాల్గొన్న టాలీవుడ్ కింగ్ నాగార్జున దీని గురించి మాట్లాడారు.

దర్శకుడు రాజమౌళి ఆర్ఆర్ఆర్ చిత్రాన్ని డాల్బీ విజన్ టెక్నాలజీ సాయంతో తెరకెక్కించాలని భావించాడని, కానీ మన దేశంలో డాల్బీ విజన్ స్టూడియోలు లేకపోవడంతో ఆయన జర్మనీ వెళ్లి పనులు పూర్తి చేసుకున్నారని వివరించారు.

ఇప్పుడు దేశంలో మొట్టమొదటిసారిగా డాల్బీ విజన్ టెక్నాలజీని తాము అన్నపూర్ణ స్టూడియోలో ఏర్పాటు చేశామని, పుష్ప 2 ది రూల్ చిత్రంతో ఈ సరికొత్త టెక్నాలజీని ప్రారంభిస్తున్నామని నాగార్జున చెప్పారు. ఈ వరల్డ్ క్లాస్ టెక్నాలజీని తొలిసారిగా తాము అందుబాటులోకి తీసుకువస్తుండడం సంతోషం కలిగిస్తోందని అన్నారు.



## యు.ఎస్.లో 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్

సంచనాలకు కేరాఫ్‌గా మారిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఓ వైపు అభిమానులు, మరోవైపు సినీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. గేమ్ చేంజర్‌ను ఎస్‌వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. పక్కా ప్రమోషనల్ స్ట్రాటజీతో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌కు నెక్ట్స్ రేంజ్‌లో సినిమా ఉండేలా డైరెక్టర్ శంకర్ సినిమాను రూపొందిస్తున్నారు. తాజాగా 'గేమ్ చేంజర్' మరో సెన్సేషన్ క్రియేట్ చేయటానికి సిద్ధమైంది. ఇండియన్ సినీ హిస్టరీలో ఇప్పటి వరకు మరే సినిమా చేయని అద్భుతాన్ని ఆవిష్కరించనుంది. డిసెంబర్ 21న అమెరికాలో 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత భారీగా జరగనుంది. కర్టిస్ కల్‌వెల్ సెంటర్, 4999 నామన్ ఫారెస్ట్, గార్లాండ్ టి.ఎక్స్ 75040 ఈ ముందస్తువేడుకి వేదిక కానుండటం విశేషం. చిత్ర యూనిట్‌తో పాటు ప్రముఖులందరూ ఈ వేడుకకి హాజరుకాబోతున్నారు. సినిమాపై అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్న క్రమంలో ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో ఇంత భారీగా జరగనున్న వేడుక అందరిలోనూ ఎగ్జయిట్‌మెంట్‌ను ఎంతగానో పెంచుతోంది. ఛరిష్మా డ్రీమ్స్‌పై ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్‌గా ఇండస్ట్రీ, యు.ఎస్ డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిటర్ సర్కిల్‌లో, ఎంట్రప్రెన్యూరర్‌గా బిజినెస్ సర్కిల్‌లో గుర్తింపు సంపాదించుకున్న రాజేష్,.. యు.ఎస్‌లో ఓ తెలుగు సినిమాకు ఇప్పటి వరకు జరగలేదు..జరగబోదు అనేంత భారీ స్థాయిలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నారు. రామ్ చరణ్‌పై అభిమానంతో రాజేష్ కల్లెపల్లి ఇంత పెద్ద ఈవెంట్‌ను చేయనుండటం అనేది ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.




## స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్"ను ప్రారంభించిన దర్శక దిగ్గజం

స్టార్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అత్యాధునిక లివర్ సంరక్షణ, ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవల కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రముఖ సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ప్రారంభించారు.

హైదరాబాద్ నగరంలోని నానక్‌రామ్‌గూడాలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజమౌళి.. స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రపంచ స్థాయి సదుపాయాలతో సిద్ధం చేసిన నిర్వహకులను అభినందించారు. ఈ సందర్భంగా దర్శక దిగ్గజం ఎస్-ఎస్ రాజమౌళి మాట్లాడుతూ.. "స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్ లాంటి సంస్థ మన హైదరాబాద్‌లో ప్రారంభం కావడం ఎంతో గర్వకారణం. లివర్ అనేది మన శరీరానికి ముఖ్యమైన భాగం. ఇలాంటి విభాగానికి ప్రత్యేకమైన సంరక్షణ అందించేందుకు ప్రపంచ స్థాయి సదుపాయాలతో రూపొందించిన ఈ ఇన్‌స్టిట్యూట్ ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ఖాయం. డాక్టర్ రవీంద్రనాథ్ గారు, డాక్టర్ మెట్టూ శ్రీనివాస్ రెడ్డి గారు, ఇక్కడి బృందం అందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ ఇన్‌స్టిట్యూట్ కేవలం హైదరాబాద్ మాత్రమే కాదు, దేశం మొత్తం గర్వించే స్థాయికి ఎదుగుతుంది." అని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## నాగ చైతన్యకు బర్త్ డే విషెస్ తెలిపిన తండేల్ టీం

యువ సామ్రాట్ నాగ చైతన్య మచ్ అవైటెడ్ ఫిల్మ్ తండేల్ హ్యూజ్ బజ్ సృష్టిస్తోంది. ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి విడుదలైన తర్వాత ఎక్సయిట్మెంట్ నెక్స్‌ట్ లెవల్ కి చేరుకుంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ ట్రాక్ మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో నిలిచి, ఇన్‌స్టంటంట్ హిట్ అయింది. నాగ చైతన్య, సాయి పల్లవి జోడిగా కనిపించిన బుజ్జి తల్లి మెలోడిక్ మాస్టర్ పీస్‌గా నిలిచి, సినిమా మ్యూజికల్ జర్నీకి చార్ట్‌బస్టర్ టోన్‌ని సెట్ చేసింది.



నాగ చైతన్య పుట్టినరోజు జరుపుకుంటున్నారు. నాగ చైతన్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, తండేల్ మేకర్స్ పవర్ ప్యాక్డ్ యాక్షన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. చేతిలో బరువైన యాంకర్‌ను పట్టుకుని, వర్షపు తుఫాను మధ్య ఓడపై నాగ చైతన్య నిలబడి కనిపించారు, అతని ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, పవర్ ఫుల్ ప్రజెన్స్ దృఢ సంకల్పాన్ని తెలియజేస్తుంది. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా నిలవనుంది. నాగ చైతన్య పొడవాటి జుట్టు, మ్యాసీ గడ్డంతో రగ్గడ్ అవతార్ లో కనిపించారు. తన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో అభిమానులను ఆకట్టుకోవడం ఖాయం. నాగ చైతన్య తండేల్ రాజు పాత్రను పోషించిన విధానం ఇండియన్ సినిమాలో చిరకాలం గుర్తుండిపోతుంది.

## మెగా ఇంట్లోకి రీతూవర్మ

పెళ్ళి చూపులు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రీతూవర్మ అందరికీ పరిచయం ఉన్న అచ్చ తెలుగమ్మాయి. తెలుగులో మంచి టాలెంట్ ఉన్న హీరోయిన్లలో ఒకరుగా పేరు తెచ్చుకుంది. స్వాగ్ సినిమాతో పలకరించిన రీతూవర్మ అడపా దడపా సినిమాల్లో నటిస్తూ వస్తూ..తాజాగా స్వాగ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫొటోలను షేర్ చేస్తుంటుంది.



మెగా కుటుంబంలో ఎక్కడ ఏ చిన్న ఫంక్షన్ జరిగినా కచ్చితంగా కనపడుతుంది. దీంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. మెగా కుటుంబంతో అంత మెరుగైన సంబంధాలు రీతూవర్మకు ఎలా ఉన్నాయబ్బా అనుకుంటున్నారు. ఒక మెగా హీరోను ప్రేమించిందని, అందుకే అక్కడ జరిగే వేడుకలకు వెళుతుంటుందని, ఆమె ప్రేమను ఇరువైపులా కుటుంబాలు ఒప్పుకున్నాయంటున్నారు. అయితే ఏ మెగా హీరోను పెళ్లి చేసుకుంటుందనే విషయం సస్పెన్స్ గా మారింది. స్టార్ హీరోయిన్ గా మారడానికి ప్రయత్నాలు తెలుగుతోపాటు, తమిళం, మళయాళ భాషల్లో నటిస్తూ స్టార్ హీరోయిన్ గా మారడానికి ప్రయత్నాలు చేస్తున్న అచ్చ తెలుగమ్మాయి రీతూవర్మ చేసుకోబోయే మెగా హీరో ఎవరబ్బా అంటూ సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఒక్కొక్కరు ఒక్కో పేరు చెబుతున్నారు. ప్రస్తుతం మెగా కుటుంబంలో పెళ్లి కాకుండా మిగిలివున్న హీరోలెవరు అనే లెక్క తీస్తున్నారు. ఫలానా హీరో అంటూ ఒకరు కామెంట్ పెడుతుంటే కాదు.. మరో హీరో అంటూ మరో నెటిజన్ కామెంట్ పెడుతున్నారు. ఇంతకీ ఇవరన్న సస్పెన్స్ మాత్రం ఇంకా వీడలేదు.

ప్రతిష్టాత్మక, భారీ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ((SVCC) సంస్థ మరో భారీ ప్రాజెక్ట్‌ను, ఆసక్తికరమైన చిత్రాన్ని నిర్మిస్తున్నట్లుగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని మరో ప్రముఖ నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో నిర్మాణం చేస్తుంది ఎస్వీసీసీ సంస్థ. ఈ సంస్థలు సంయుక్తంగా గత ఏడాది సాయి దుర్గా తేజ్, సంయుక్త మీనన్‌లతో కార్తీక్ దండు దర్శకత్వంలో బ్లాక్‌బస్టర్ 'మిస్టికల్ థ్రిల్లర్ 'విరూపాక్ష' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు 'విరూపాక్ష' చిత్రంతో దర్శకుడిగా తన ప్రతిభను చాటి చెప్పిన కార్తీక్ దండు దర్శకత్వంలోనే ఈ తాజా చిత్రాన్ని భారీ చిత్రాల మేకర్ ప్రముఖ బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ కూడా వన్ ఆఫ్ ద ప్రొడ్యూసర్‌గా ఉండటం ఈ సినిమాకు మరో ఆకర్షణ. కాగా ఈ చిత్రంలో వైవిధ్యమైన చిత్రాలతో ప్రామిసింగ్ కథానాయకుడిగా పేరున్న యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య హీరోగా నటిస్తున్నారు. శనివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా, ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఒక అద్భుతమైన కన్ను ప్రతీకతో పాటు, రాక్ క్లైంబింగ్ టూల్స్‌తో ఓ పర్వతంపై నిలబడి ఉన్న నాగ చైతన్య కనిపించారు. ఇది ప్రేక్షకులలో భారీ ఆసక్తిని రేకెత్తించింది.




## మరింత వైభవంగా 'సినిమాటికా ఎక్స్‌పో' : పి.జి. విందా

2004 లో వచ్చిన అవార్డ్ విన్నింగ్ మూవీ గ్రహణం తో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన పి.జి. విందా, తన అసాధారణ ప్రతిభతో అనతికాలంలోనే గొప్ప ఛాయాగ్రాహకుడిగా పేరు పొందారు. ది లోటస్ పాండ్ చిత్రంతో దర్శకుడిగానూ తనదైన ముద్ర వేశారు. రెండు దశాబ్దాలుగా సినీ రంగానికి సేవ చేస్తున్న పి.జి. విందా, ఎప్పటికప్పుడు నూతన సాంకేతికలను పరిచయం చేయడంలోనూ ముందుతుంటున్నారు. ఈ క్రమంలోనే సినిమా నైపుణ్యం మరియు సాంకేతిక ఆవిష్కరణల గొప్ప వేడుక 'సినిమాటికా ఎక్స్‌పో'కు శ్రీకారం చుట్టారు. ఇటీవల హైదరాబాద్‌లోని నోవాటెల్ లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సెక్రటరీ ఎస్. కృష్ణన్, తెలంగాణ ప్రభుత్వ %ఖుజుడజ% మరియు పరిశ్రమలు %డ% వాణిజ్యం ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఎందరో సినీ దిగ్గజాలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. సరికొత్త సాంకేతికతను పరిచయం చేయడంతో పాటు, యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ.. హైదరాబాద్ ను సినిమా మరియు డిజిటల్ క్రియేటివిటీ కేంద్రంగా మలచడమే లక్ష్యంగా 'సినిమాటికా ఎక్స్‌పో' అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన పి.జి. విందా పలు ఆస్తికర విషయాలను పంచుకున్నారు. 2004 వచ్చిన గ్రహణం చిత్రంతో సినిమాటోగ్రాఫర్ గా నా ప్రయాణం మొదలైంది. అప్పటి నుంచి మీడియా నాకు ఇస్తున్న సపోర్ట్ ను మరువలేను. గ్రహణం సినిమాటోగ్రఫీకి నాకు ఎన్నో ప్రశంసలు దక్కాయి. నిజానికి ఆ సమయంలో డిజిటల్ అంతగా లేదు. ఇండియాలో తొలుత డిజిటల్ చిత్రీకరణ జరుపుకున్న సినిమాల్లో గ్రహణం ఒకటి. రాబోయే ఐదు, పదేళ్లలో డిజిటల్ దే హవా ఉంటుందని అప్పుడే చెప్పాను. నా అంచనానే నిజమైంది.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

డిజిటల్ న్యూస్ పేపర్ ఆదివారం 24, ఆగస్టు 2023

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,70,650

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో

